304380

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

సరములు బలహీనతకు స్త్రీలకు గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. సెంట్రల్ ముందు— సెంట్రల్ తర్వాత సంప్రదించండి డా. రాయ్, గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధీ నగరం, విజయవాడ—3. ఫోన్ : 74658
సంప్రతించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9.30 వరకు (ఆదివారముకూడా అనుమతి పనివేయును)

ఉదయం ***

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
24—6—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 4
వెల : 18 పైసలు

ఆరోగ్యకరము, పుష్టికరమైన ఆయిన నరములకు
సాధన శుక్రసంజీవిన్
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & ఆపరేషను
సాధన ఫార్మసీ



రెండు రాష్ట్ర వైద్యకళాశాలల స్థితి పరిశీలనకు నిపుణుల సంఘం

బెంగుళూరు, జూన్ 23 : కేంద్ర ఆరోగ్యశాఖ నియమించే రెండు నిపుణుల సంఘాలు వచ్చే వారం ఆంధ్రప్రదేశ్—కర్నాటక రాష్ట్రాలకు వెళ్ళి, ఆ రాష్ట్రాల వైద్య కళాశాలల్లోని వసతులను పరిశీలిస్తారు. ఈ రాష్ట్రాలలోని కొన్ని మెడికల్ కాలేజీల గుర్తింపు రద్దుకు దారితీసిన వైద్య సంఘం వారు సిఫార్సు చేసి వున్నారు.

కేంద్రఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్ సింగ్ నేడిచ్చిన విలేకరుల సమావేశంలో పరిశీలనల సంఘాలలో ఒక్కొక్కదానిలో ఇద్దరు నిపుణులు వుంటారని, వచ్చే రోజులలో వారి నియామకం జరుగుతుందని "వారినియామకం ఇప్పటికే భారత వైద్య సంఘం సిఫార్సులు, రాష్ట్ర ప్రభుత్వాల వివరణలను కూడా గమనించి, ఈ మెడికల్ కాలేజీల గుర్తింపు సమస్యపై కేంద్రం అవసరం లేకుండా నిర్ణయించవలసి వుంటుంది" అన్నారు.

భారత వైద్య సంఘం వారు కర్నాటకలో ఆరు, ఆంధ్రలో రెండు వైద్య కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సిఫార్సు చేసివున్నారు.

భారత వైద్య సంఘంవారు కొన్ని వైద్య కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని చేసిన సిఫార్సు పెక్కు అక్రమాలు దారితీసినవి డాక్టర్ కరన్‌సింగ్ చెప్పారు. దీన్ని తుది నిర్ణయం చేయడానికి ముందు, విద్యార్థుల శ్రేయస్సు, కాలేజీలలో వైద్య ప్రమాణాల పరిరక్షణను లాను మనస్సులో పుంచుకోవలసి వుంటుందన్నారు. విద్యార్థులు తమ తప్పు లేకపోయినా బాధలు పడకుండా చూడగలనని హామీ ఇచ్చారు. దీనిపై తుది నిర్ణయం ఇప్పటికే అవసరమైనదని, ఇంకా ఆలస్యంకాకుండా చూడగలనని కూడా వాగ్దానం చేశారు.

రాష్ట్రపతి పదవి: శ్రీ గిరి భావాలు

న్యూఢిల్లీ, జూన్ 23 : రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలను గూర్చి— రాష్ట్రపతి వ్యక్తిత్వాన్ని గూర్చి ఇంకను మునుపు జరిగిన పూహాగానాలు శ్రీ వి. వి. గిరి మరో భావాలను పరిగణలోకి తీసుకున్నట్లుగా కనిపించదు.

తాము పదవికో కొనసాగబలచలేదని తమను కలుసుకున్న వారితో చెప్పినట్లుగా వెలువడిన వార్తలు, పూహాగానాలు రాష్ట్రపతికి ఆశ్చర్యం కలిగించినట్లుగా తెలిసింది.

విషయాన్ని అంతటినీ తాము జాగ్రత్తగా ఆలోచిస్తున్నామని ఎవరికీ ఎలాంటి అభిప్రాయాలు చెప్పలేదని, ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ప్రజలకు చెబుతామని శ్రీ గిరి పి. టి. ఐ. వార్తా సంస్థకు తెల్పారు.

పదవిని పట్టుకుని ప్రాకులాడాల్సిన అవసరం శ్రీ గిరికి లేకపోయినా, వివిధవర్గాల వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలను, చేసిన సూచనలను ఆయన జాగ్రత్తగా పరిశీలన చేసుకున్నారని రాష్ట్రపతికి సన్నిహితులైన వారు చెప్పారు.

"శ్రీ గిరి ఏ అవకాశాన్ని త్రోసిపుచ్చలేదు. ఆయన ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు" అని రాష్ట్రపతి సన్నిహితులలో ఒకరు అన్నారు.

శ్రీ గిరి, శ్రీమతి ఇందిరాగాంధి ఇంతవరకు ఈ విషయం చర్చించినట్లు కనిపించలేదు.

వైద్య విద్యా కమిషన్

బెంగుళూరు, జూన్ 23 : వైద్య విద్యను, ఇలోపికంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ పడేట్లుగా మార్పులు చేయుటకు త్వరలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వం, వైద్య విద్యా కమిషన్‌ను నెలకొల్పగలదని కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖ మంత్రి డాక్టరు కరన్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుత వైద్య విధానం, అభివృద్ధి చెందిన దేశంలో వాగా పనియోగపడే రీతిగా వుందని ఆయన అన్నారు.

డాక్టర్ కరన్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ, అమెరికా, బ్రిటన్‌లో వైద్య సర్వీసులలో సగం వాటితో భారతీయ సిబ్బంది వున్నారని, అయితే భారతదేశంలో జమ్ము కాశ్మీర్‌లోని తమ సొంత నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో, 160 కిలోమీటర్ల దూరంలోనయినా ఆసుపత్రులు లేవు అని తెలియచేశారు.

వైద్య విద్య విధానాన్ని, దానిపై ఖర్చు పెట్టే వనరులద్వారా గరిష్టమయిన ప్రయోజనం చేకూరే విధంగా మార్పుచేసుకొన వలసివున్నది. అని కేంద్రమంత్రి అన్నారు.

ఇంక అఖిలభారత వైద్యశాస్త్రాల సంస్థలను వేటికి నెలకొల్పే ప్రతిపాదన లేదు అని కూడా అన్నారు. (ఇక్కడ లేరింగ్ ఆస్పత్రిని కేంద్ర సహాయంతో అఖిలభారత వైద్య శాస్త్ర సంస్థగా మార్చాలని కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించి వున్నది)

అయిదవ ప్రణాళికలో కుటుంబ నియంత్రణకి రు. 516 కోట్లు కేటాయించటం జరిగిందని చెప్పారు భక్కడి అఖిలభారత మానసిక ఆరోగ్య సంస్థనీ, మానసిక రుగ్మత కలిగిన ఆలయాన్ని (మెంటల్ హాస్పిటల్) సమన్వయం సాధించేందుకు - సలీనంచేయటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వైద్య విద్యా కమిషన్‌లో నియమించే సభ్యులపేర్లని రాము త్వరలో ప్రకటించ గలమని డాక్టర్ కరన్‌సింగ్ చెప్పారు.



స్థానికులకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ప్రవేశాల క్రమబద్ధం : త్వరలో నే ఉత్తర్వులుజారీ

న్యూఢిల్లీ, జూన్ 23 : ఆరు సూత్రాల పథకం లక్ష్యాలను నెరవేర్చడం కోసం, రాష్ట్రంలో వెనుకబడిన తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది.

రాష్ట్రం నుంచి యిక్కడకు అందిన అధికార పత్రసూనాల ప్రకారం, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో మూడు సిమెంటు కర్మాగారాలు ఒక స్పాంజిఐరనుపని కర్మాగారం, బొగ్గు ప్రాతిపదికగా పని చేసే ఒక ఎరువుల కర్మాగారం నెలకొల్పబడుతున్నాయి.

గత సెప్టెంబరులో రూపొందించబడిన ఆరుసూత్రాల పథకాన్ని అమలు జరపడానికి గడ ఆరు నెలల కాలంలోను పెక్కు చర్యలు తీసుకోబడినాయి. వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా రాష్ట్ర రాజధాని అభివృద్ధికి హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపనకు, ఉద్యోగాల విషయంలో అవసరమయిన ఏర్పాట్లు చేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ప్రణాళికా సంస్థను ఏర్పాటు చేసింది. తెలంగాణా రాయలసీమ, కోస్తాజిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడానికి మూడు ప్రాంతీయ అభివృద్ధి సంఘాలను కూడా నియమించారు. ఈ సంఘాలు పనిచేయనారంభించాయి.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం అయిదవప్రణాళికా కాలంలో 90 కోట్ల రూపాయల మేరకు సత్వేక సహాయాన్ని అందజేయగలమని కేంద్ర ప్రభుత్వం యిటీలనే ప్రకటించింది. ఈ మొత్తాన్ని వినియోగించడానికి సంబంధించి సవివరమయిన బడ్జెటులను రూపొందిస్తున్నారు. తెలంగాణా, రాయలసీమ, కోస్తాంధ్రలకు ఈ మొత్తాన్ని 5:3:2 నిష్పత్తిలో పంపిణీ చేస్తారు.

పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తానన్ని ప్రవేశపెట్టింది. ఆరు సూత్రాల పథకంలో ఉద్దేశించిన విధంగా రాష్ట్రరాజధాని నగరం అభివృద్ధి కోసం ఇది ఉద్దేశించబడింది. రాష్ట్ర రాజధాని నగరం అభివృద్ధికోసం ప్రత్యేక సహాయం ఈ ఏడాది ఒక కోటి రూపాయలను యివ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్రంలో విద్యా సౌకర్యాలను పెరుగున వరచడానికి హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని సత్వరమే స్థాపించడం కోసం చర్యలు తీసుకోబడుతున్నట్లు అధికార వర్తమానం తెలుపుతోంది. కేంద్ర విద్యా శాఖలో ఒక కార్యాచరణ బృందాన్ని తగు సిఫారసులు చేసే నిమిత్తం నియమించాలి. పాదనిక ఏర్పాట్లను చేసే నిమిత్తం ప్రత్యేక అధికారి ఒకరు త్వరలోనే నియమితులవుతారని తెలుపుతూ స్వీకరించినున్నారు. కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపనకు ఒక బిల్లును త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు.

స్థానికులకు ప్రాధాన్యం యిచ్చే ప్రతిపాదికపై విద్యా సంస్థల్లో ప్రవేశాలను క్రమబద్ధం చేయడానికీ, ప్రభుత్వోద్యోగాలలో నియామకాలు చేయడానికి సంబంధించిన వ్యవహారాలు ఖరారు అవుతున్నాయి. ప్రవేశ సూత్రాలను నిర్దేశించే రాజ్యాంగసూత్రాలు మరియు ఉత్తర్వులు త్వరలోనే జారీ కాగలవనుకుంటున్నారు. ఈ ఉత్తర్వులు వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలులోకి వస్తాయి. ఉద్యోగ వ్యవహారాలకు సంబంధించిన ఇలాంటి ఉత్తర్వులు కూడా త్వరలో ఖరారు కాగలవని భావిస్తున్నారు.

శ్రీ జలగం వెంగళరావు గత డిశంబరులో ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి రాష్ట్ర సాంస్కృతిక, రాజకీయ సమైక్యతను పరిరక్షించవలసిన అవ్యవహితమైన సంగతి చెప్పారు. రాష్ట్ర సత్వర పారిశ్రామికాభివృద్ధి కోసం తాను కృతనిశ్చయంతో పని చేయగలనని కూడా ఆయన ప్రకటించారు. ఈ విధానాన్ని అనుసరించి రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ప్రారంభించే అవుత్సాహికులకు ప్రత్యేకమయిన సబ్సిడీ, తగిన సమయానికి సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గత ఏప్రిల్‌లో జలీనగర్—నడికుడి రైల్వే మార్గం నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఇబ్రహీంపట్నం వద్ద ధర్మల్ విద్యుత్ కేంద్రానికి పునాదులు వేసి రైల్వే వ్యాగన్ల పరామ్మతు కేంద్రానికి కూడా ఆమోదంకుస్థాపన చేశారు.

అణ్వస్త్ర పరీక్షకు బ్రిటన్ యత్నం: లండన్‌లో కలవరం

లండన్, జూన్ 23 : బ్రిటన్ అణుబాంబు పరీక్ష జరుగుతున్నట్లు, వచ్చిన వార్తలపై లేబరుపార్టీలోని పామపక్ష ఎమ్.పి.లు ఆగ్రహం ప్రకటించారు. అధికారంలోవున్న ఈ లేబరు పార్టీలో ఈ విషయంలో తీవ్ర విభేదాలు ప్రారంభమైనవి.

ఆటుబాంబు పరీక్ష జరుపుతారన్న వార్త నిజమైతే తీవ్రప్రతిఘటన తప్పదని లేబరు పార్టీలోని వామపక్ష నాయకులైన సిడ్నీబిడ్, టోనీ బెన్ హెచ్చరించారు.

అమెరికాలోని నెవాడా ప్రాంతంలో బ్రిటన్ అణ్వస్త్ర పరీక్షను భూగర్భంలో కొద్దిరోజులలో జరుపబోతున్నదని లండన్ "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక నిన్న ప్రకటించింది. దీనితో దేశంలో కలవరం బయలుదేరింది. బ్రిటిష్ విదేశాంగ, రక్షణ మంత్రిత్వశాఖల అధికారులు ఈ వార్తను ధృవీకరించ లేదు. ఖండించనూలేదు.

లేబరుపార్టీలోని వామపక్షీయులు రెండు రాత్రి సమావేశమవుతున్నారు. ఈ సమస్యపై చర్చ జరిపేందుకు సోమవారంనాడుకా మన్ప్ సభను అత్యవసరంగా సమావేశ పరచాలని సభాపతిని తాము కోరినట్లు, లేబరు ఎమ్.పి. అర్థర్ లఘాన్ చెప్పారు.

ఈ అణ్వస్త్ర పరీక్షను లేబరు ఉద్యమం జరుగనివ్వబోదని ఆయన అన్నారు.

భారత్‌అణుశక్తి పరీక్షను జరిపితే బ్రిటన్ ఇటీలే ఖండించి ఇప్పుడు తానే ఇందుకు పూనుకొనడం దురదృష్టకరమని లండన్‌లోని వామపక్షీయులు వివరాం తెలిపారు.

చైనా, ఫ్రాన్సులు వాతావరణంలో ఇటీవల జరిపిన అణ్వస్త్ర పరీక్షల పట్ల బ్రిటిష్ ప్రభుత్వం వివరాం తెలిపింది.

లాకర్ నుంచి రూ. 55 వేల ఆభరణాలు మాయం

నెల్లూరు, జూన్ 23 : నెల్లూరు పట్టణ నడిబొడ్డు ప్రాంతంలోని సంతపేటలో గల బ్రిదాజస్టోన్‌వాచ్‌పెలస్—పాప్‌బ్రోకర్స్ (తాకట్టు వ్యాపారులు) వ్యాపార సంస్థలో 19వ తేది రాత్రి దొంగతనం జరిగింది. 1386.850 గ్రాముల బంగారం, 209 తులాల వెండి గల 103 వస్తువులు పోయినాయి. వాటి విలువ రు. 55 వేలు ఉంటుందని అంచనా. గ్రాడేజ్ లాకర్‌లో గల ఆ వస్తువులు మాయమయ్యాయి. తాకట్టువస్తువులన్ని పోయాయట. అందుగల మిగతా లక్ష రూపాయల నగల ఆస్తి అలాగే ఉన్నదట. సంస్థ యజమాని శ్రీ కాపుగంటి వెంకట సుబ్బయ్య పోలీసు ఫిర్యాదు చేశారు. (స్వ.వి.)

బోగంమేళం ఆడిన నేరానికి జరిమానా

కాకినాడ, జూన్ 23 : అమలాపురం తాలూకా వేమవరంలో 13వ తేది రాత్రి బోగంమేళం ఆడుతున్నారనే ఆరోపణపై కొంతమంది స్త్రీలపైన, వారి నాయకురాలిపైన కేసుపెట్టారు. అమలాపురం మేజిస్ట్రేటు మనిషికి రు. 20 చొప్పున జరిమానా విధించారు. పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పోతారెడ్డి యీ దాడిని నిర్వహించారు. (స్వ.వి.)

మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీలో ప్రేలుడు : 9 మంది మృతి

మద్రాసు, జూన్ 23 : ఈ పట్టణ శివారులోని మనాలి వద్ద గల మద్రాసు రసాయనిక ఎరువుల కర్మాగారంలోని అమ్మోనియా డివిభాగంలో నిన్న రాత్రి సంభవించిన ప్రేలుడులో మృతుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

ప్రమాదంలో గాయపడిన యిద్దరు వ్యక్తులను ఆస్పత్రిలో చేర్చగా, వారిలో ఒకరు నేడు చనిపోయారు.

ఒక కంత నుండి గ్యాస్ బయటకు రావటంవల్ల అగ్నిప్రమాదం సంభవించి కంట్రోలు రూమ్‌లో పడిమంది సిబ్బంది చిక్కుపడిపోయారని, వారిలో ఎనిమిదిమంది అక్కడికక్కడే మరణించారని అధికారులు తెలిపారు.

ప్రమాదంవల్ల యంత్రాలకు కలిగిన నష్టాన్ని, ప్రమాద కారణాలను మదింపు చేస్తున్నారు.

ఈలోగా ,మృతుల కుటుంబాలకు సంస్థ మేనేజిమెంటు వీలయిన సహాయం అంతా అభింపజేస్తోంది.

—:o:—

300 పాయింట్లు దాటిన టోకు ధరలు

న్యూఢిల్లీ, జూన్ 23 : అన్నిరకాల సరకుల టోకు ధరల సూచి మే చివారుకు వారంలో 300 పాయింట్లను దాటింది. గత ఏడాది స్థాయిలో పోల్చి చూసినట్లయితే ఈ పెరుగుదల 24.6 శాతం ఎక్కువగావున్నది.

1961—62 ప్రాతిపదిక సంవత్సరంగా వున్న అన్నిరకాల సరకులలో టోకుధరల సూచి 1971—72 వరకు నిలకడగానే వున్నది. అయితే ఆతర్వాత వేగంగా పెరగనారంభించింది. 1972 జూలైలో 20.5 పాయింట్లు వుండగా 1973 ఆగస్టు నాటికి 251 పాయింట్లకు డిశంబరు నాటికి 261.1 పాయింట్లకు ఇది పెరిగింది. 1973 జూన్ 1974 జూన్‌ల మధ్య 65 పాయింట్లు పెరిగాయి.

శ్రీ చవాన్ మాస్కో చేరిక

మాస్కో, జూన్ 23: భారత ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిచ్చటికి వచ్చారు. శనివారం వరకు ఇక్కడ ఉండి సోవియట్ అధికారులతో సమాలోచనలు జరుపుతారు.

రాజకీయ, పరి[illegible] రంగాల్లో అవినీతి పై దర్యాప్తు

—జయప్రకాశ్ విజ్ఞప్తి

అలహాబాదు, జూన్ 23 : రాజకీయ, పరిపాలనా రంగాలలో అవినీతిపై దర్యాప్తు జరిపేందుకు మంత్రిత్వ సంఘాన్ని నియమించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కేంద్ర ప్రభుత్వానికి నేడు సూచించారు.

ఈ సంఘం కేవలం నివేదికను సమర్పించడమేగాక లోగడ నియమించిన సంఘాలు, నాయకులు, ప్రతిపత్తాలు, ఎన్నికల సంఘం చేసిన సిఫారసులు పీలైనంత త్వరగా అమలు జరగడానికి అనువైన చర్యలను కూడా సూచించాలని ఆయన చెప్పారు.

దశాబ్దం నాటి సంతానం కమిటీ నివేదిక ఇంత వరకు అమలులోకి రాలేదని, సంతానం కమిటీ, పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన అనేక సిఫారసులు ప్రభుత్వం దృష్టికి రానేలేదని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

రాజకీయ రంగంలో అవినీతి ప్రబలడానికి ఎన్నికల నిధి అనేది ప్రధాన సాధనంగా ఉన్నందున ఎన్నికలను పీలైనంత తక్కువ ఖర్చుతో జరిగేటట్లు చూడాలని ఆయన అన్నారు.

—o/n—

"నా బాధేమిటో చెప్తాగాని ముందు మీ డిగ్రీ కాగితం ఓసారి నాకు చూపిస్తార్రా!"

రాధాకృష్ణన్ ఆరోగ్యం

మద్రాసు, జూన్ 23: మాజీ— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆరోగ్య స్థితిలో మార్పులేదని డాక్టర్లు నేటి మధ్యాహ్నం ప్రకటించారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు నిన్న ఉదయం పక్షవాతం సంభవించింది. ఆసుపత్రిలో చేరారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, సంస్థాకాంగ్రెస్ నాయకులు శ్రీ కామరాజ్, అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. ఆర్. నేటి ఉదయం ఆసుపత్రికి వచ్చివెళ్ళారు.

శ్రీనగర్, జూన్ 23 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న తనమనుమడు రాహుల్‌తో కలసి దాల్ సరస్సులో ఓడలో విహారం చేశారు.

జంటనగరాలలో విద్యార్థులకు తక్కువ రేట్ల బస్సు పాస్‌లు : ఆర్. టి. సి. నిర్ణయం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 23: జంటనగరాలలో లక్షలాది విద్యార్థులకు తక్కువ రేట్లకు "బస్ పాస్‌లు" ఇవ్వాలని రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించినట్లు ఆ సంస్థ లక్ష్యార్థుడు శ్రీ పి. సరసింగరావు ఇచ్చిన సాయంత్రం విలేకరులతో హామీ ఇచ్చారు. తెలిపారు.

గత ఏడాది 24 వేల మంది విద్యార్థులు యీ సౌకర్యం తీసుకోనటం వల్ల ఆర్. టి. సి. కి దాదాపు 27 లక్షల రూపాయలు నష్టం వచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు లక్ష మంది విద్యార్థులకు ఈ సదుపాయం కలుగజేయటం వల్ల ఆర్. టి. సి. కి 80 లక్షల రూపాయలు నష్టం రాగలదని శ్రీ సరసింగరావు అన్నారు.

ఇటీవల పెంచిన బస్సు చార్జీలు సహేతుకమేనని శ్రీ సరసింగరావు, ఆర్. టి. సి. జనరల్ మేనేజరు శ్రీ అజిత్‌సింగ్ సమర్థించారు. చార్జీల పెంపువల్ల విద్యార్థులకు, ఎస్. టి. ఒ. లకు ఎట్టి అసౌకర్యం కలగదనే వారు అన్నారు. ఎస్. టి. ఒ. లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని వారు చెప్పారు.

అంతే గాక జంటనగరాలలో తరచు బస్సులలో తిరిగే పౌరులకు నూడ పాస్ సౌకర్యం అలుగజేసే ప్రతిపాదన ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ పాస్ లు మూడు నెలలోపాలి ఇవ్వాలని యోచిస్తున్నారు. విద్యార్థులకు సైతం ఇకనుండి నెలకు గాక, మూడు నెలలోపాలి పాస్ జారీ చేసారు.

త్వరలో జంటనగరాలలో పంట అదనపు బస్సులు ప్రవేశపెడుతున్నట్లు శ్రీ అజిత్ సింగ్ చెప్పారు. తమిళనాడు ప్రభుత్వంలో కుచురుకున్న ఒడంబడిక ప్రకారం మద్రాసులోని అశోకాలేలెండ్ నుండి ఆర్. టి. సి.కి 400 బస్సులు రాగలవని ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. పెంచిన చార్జీలు మద్రాసు కంటే చాలా తక్కువని వారు చెప్పారు. తమిళనాడు బస్సు రవాణా సంస్థకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ, గ్రాంటు అందుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థకు అ పదుపాయం లేదని వారు అన్నారు.

పైగా తమిళనాడులో మోటారువాహనాల పన్ను రోజుకు 50 రూపాయలు రాగా ఆంధ్రప్రదేశ్‌లో అది 80 రూపాయలని, అంటే గాక ఇక్కడ 30శాతం సర్‌చార్జీ ఉందని వారు చెప్పారు. ఏ విధంగా చూసినా ఇతర రాష్ట్రాలకంటే మన చార్జీలు తక్కువ అని వారు వాదించారు.

జంట నగరాలలో 500 బస్సులు నిత్యం హిస్తుంటే 90 లక్షల రూపాయల నష్టం వస్తుందని తెలిపారు.

వచ్చే అయిదేళ్లలో ఆర్. టి. సి. వారు ప్రయాణికుల సౌకర్యాల కోసం 6 కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు, ఈ ఏడాది 160 లక్షలు కేటాయించినట్లు వారు పేర్కొన్నారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 23:

ఆర్. టి. సి. బస్ చార్జీలని పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయమును ప్రజ: సరితీలించి, ఆందోళనకు తావులేకుండా చేయవలసిందని, బస్‌చార్జీల పెరుగుదలకి వ్యతిరేకంగా ఆందోళన జరుపుటకు ఏర్పాటయిన విద్యార్థి కార్యాచరణ సంఘం సలహాదారు శ్రీ షఫీఫుక్ రహమాన్ (శాసన సభ్యుడు) నేడు రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ జలగం వెంగళరావుకి విజ్ఞప్తి చేశారు. ఆందోళన సాగితే అది ప్రజ్వరానికి దిగే అవకాశం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

బస్సు చార్జీల పెంపుదల చాలా అన్యాయం అని ఆయన అభిప్రాయపడ్డారు. పెంచిన ధరలు తగ్గించివేయాలని అన్నారు. దేశంలో విద్యార్థుల కార్యాచరణ సంఘం జూన్ 25 సమావేశం అయి ప్రత్యక్ష చర్యకి కార్యక్రమం తయారు చేస్తుంది అని కూడా తెలియజేశారు.

కార్యాచరణ సంఘం తరపున 11 మంది విద్యార్థులు గల ప్రతినిధి వర్గం, రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావుని కలుసుకొని, విద్యార్థులకి, పేదవర్గాలని ఎదుర్కొనే సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ ప్రతినిధివర్గ సభ్యులు న్యాయకళాశాల విద్యార్థి నాయకుడు శ్రీ జి. రామకృష్ణా రెడ్డి నాయకత్వం వహించారు. తమ వలకు జరిగి నినియోగించుకుని రేట్లు తగ్గేట్లు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ సెంపుదల విద్యార్థులకు, సామాన్య ప్రజలకు ఇబ్బందిగా పరిణమించగలదనీ ప్రధానంగా నిరుద్యోగ యువకులకు, ఎస్. టి. వో. లకు బాధాకరం అవుతుందనీ, మరొక విద్యార్థి నాయకుడు, కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ సురేంద్రదాదాజి, పేర్కొంటారు.

బస్సుచార్జీల పెంపును నిజ్జిస్తూ, కార్యాచరణ సంఘం రాష్ట్రం ఏకగ్రీవంగా ఒక తీర్మానము ఆమోదించింది.

శాంతియుతంగా బస్సు చార్జీ పెంపుదలకు నిరసన తెల్పాలని శ్రీ యు. సురేష్‌బాబు (అగర్వాల్ సైన్సు కళాశాల) విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రేట్ల పెంపుదల నిర్ణయంపై ప్రజ: పరిశీలించాలని ఆయన అధికార్లకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ చక్రపాణి (ఎస్. వి. సైన్సు కళాశాల) శ్రీ సూర్యకాంత్ (సంజర్ కళాశాలలు తిరిగి రేరుక నుండే ఛార్జీలు రిగి తగ్గించాలని రవాణాశాఖ అధికార్లకి విజ్ఞప్తి చేశారు.

ఆహార విధానాలపై కేంద్రం పునరాలోచన

రాటన్, జూన్ 23 : కేంద్రప్రభుత్వం ఒక ఆహార విధానం గురించి పునరాలోచిస్తోంది. పత్రికలకు యిచ్చిన హక్కులను ఉపసంహరించుకునే నిర్ణయం గురించి తీవ్రంగా పరిశీలిస్తోంది.

పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఫూరన్‌ముఖర్జీ నిన్న యిక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎర్నాకులం జిల్లా మహిళా సంఘం తన వార్షికోత్సవాల చివర సభలో ప్రసంగించిన ప్రముఖ సంఘ్ పై విషయాన్ని విలేకరులకు తెలిపారు. గోధుమలకు సంబంధించిన ప్రభుత్వ కొన్నివిధానం గురించి బహిరంగ ఆమె ప్రస్తావించింది వుంద పచ్చు. ఈ కొత్త విధానం ప్రకారం తోలుకర్రలు స్వేచ్ఛ విక్రయాలలో తాము పోటీగాలు చేసి నప్పటికీ నూన్ని ప్రభుత్వానికి విక్రయించవలసి వున్నది.

ఆహార, వ్యవసాయ కార్యక్రమాలను, విధానాలను రూపొందించి అమలు జరుపుదానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన ఉన్నతాధికార మంత్రివర్గ సంఘం ఏర్పాటయినదని శ్రీమతి ఫూర్ముఖర్జీ తెలిపారు.

11 బస్తాల శనగపప్పు స్వాధీనం

విజయవాడ, జూన్ 23 : సుమారు 11 బస్తాల మంచి శనగపప్పును పోలీసులు స్వాధీనపరచుకున్నారు. రాయగడ పాసెంజరు రైల్వే వ్యాగనునుండి యీ బస్తాలు దొంగిలించినట్లు తెలుస్తున్నది.

మూడు రోజుల క్రితం యీ బస్తాలు అపహరించారని పోలీసులు పేర్కొన్నారు. వాటిని దాచేందుకు తరలిస్తున్నారా పోలీసులు లారీని అడ్డగించి ఆస్తిని స్వాధీనపరచుకున్నారు. పోలీసులు నలుగురిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

కొండపల్లి పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ డి. సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ తాలూకా సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ కోటా సుబ్బారావు పర్యవేక్షిస్తున్నారు.

—:o:—

తమిళ రక్షణ సంఘం సభ్యుల అరెస్టు

మద్రాసు, జూన్ 23: తమిళ రక్షణసంఘానికి చెందిన, రెండు జట్టులుగా ఉన్న 90 మందిని, స్థానిక సినిమాహాలులో శ్రీ ఎం. జి. ఆర్. అన్నా డి. ఎం. కె. నాయకుని సినిమా ప్రదర్శనకు నిరసన తెలియజేయడానికి ప్రారంభించు రాగా పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

లారీ ప్రమాదంలో బాలుని మృతి

విజయవాడ, జూన్ 23: కొండపల్లి సమీపంలోని తుమ్మలపాలెంవద్ద కాంక్రీటును కలిపేయంత్రాన్ని వేగంగా వస్తున్న లారీ ఢీకొన్న ప్రమాదంలో 16 సంవత్సరాల బాలుడు చనిపోయాడు. మరొకబాలుడు గాయపడ్డాడు.

కాంక్రీటు కలిపే యంత్రాన్ని లాగుతున్న రెండు లారీలలో ఒకటి అక్కడికక్కడే చనిపోయింది. రెండవది గాయపడింది. కొండపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

EDUCATIONAL

ప్రైవేట్‌గా చదువగోరుచున్నారా?
ఎస్.ఎస్.ఎల్.సి. తర్వాత మూడు ఏండ్లలోను, PUC తర్వాత రెండు ఏండ్లలో పట్టభద్రులు కావచ్చు. ఎం.ఏ. డిగ్రీకూడా ఒకటి రెండు దఫాలలో పొందవచ్చు. IAS/IPS IFS & ఇట్టి అనుబంధ 24 రకాల సర్వీసులకు పట్టభద్రులు పోటీకు కావచ్చును. ఇంటర్‌పాసైనవారు బి.ఏ/బి.కాం. రెండవ ఏడాది చదువవచ్చును. రు. 4 పంపండి. మీరు ఏకోర్సులో చేరదలచారో స్పష్టంగా తెలుపుచూ ప్రాస్‌పెక్టస్ పొందండి.
National Institute, Dharwar.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య శాఖ
వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకాలోని పెనిగిరి దువ్వూరు రిజర్వాయరునందలి చేపలను పట్టుకొను హక్కును, అమ్మకమును 1384 వ ఫసలికి అనగా 1974 వ సంవత్సరం జూలై నెల 1 వ తేదీమంచి 1975వ సంవత్సరం జూన్‌నెల 30వ తేదీవరకు పడుగుపాడు మత్స్య శాఖ ఇన్‌స్పెక్టరు వారిచే, పడుగుపాడు మత్స్య శాఖ ఇన్‌స్పెక్టరు కార్యాలయము నందు, 1974వ సంవత్సరం జూలైనెల 5వ తేదీన 6—7—1974: సాయంకాలం 3 గంటలకు బహిరంగముగా వేలంవేయబడును.

వేలంపాటకు సంబంధించిన వివరములు షరతులు వగైరా అంశములను నెల్లూరు మత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయములో గాని లేక పడుగుపాడు మత్స్యశాఖ ఇన్‌స్పెక్టరు వారి కార్యాలయములో కార్యాలయము పనిచేయు సమయం దెవుడైనను అడిగి తెలుసుకొనవచ్చును.

యస్. యస్. డి. ఈశ్వరరాజు,
మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు, నెల్లూరు.
12—6—74.

EDUCATIONAL

FOR SCHOLARSHIPS, Assistanceships, Study Grants and Admissions in Europe, USA, CANADA and Asian Universities. Also for all kinds of Jobs Abroad. Expert guidance and complete details including "How and where to apply" in our specially prepared Brochure. Brief particulars for RupeeOne by Money order only – Overseas Educational Service Centre (Regd) C-74 Sujan Singh Park, New Deihi-110003.

ఆంధ్రప్రదేశ్ భూతిమము

ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర, ముందడుగు పత్రికలలో వరుసగా 26—5—74, 26—5—74, 27—5—74, 27—5—74 తేదీలలో ప్రకటించిన "ఆంధ్రప్రదేశ్ మత్స్య సంవర్ధన శిక్షణశాల, జగన్నాథపురం, కాకినాడ—2" ప్రకటనకు

సవరణ

పైన ఉదహరించిన ప్రకటన ఒకటవపేరా అఖరున ఈ క్రింది విధముగా చదువుకొనవలెను.

"పదరు ఇంటర్వ్యూ చేయబడిన అభ్యర్థులలో పెలక్షన్ కమిటీవారు అర్హతగల ఇరువదిమంది (20) అభ్యర్థులను మాత్రమే శిక్షణ కొరకు ఎన్నుకొందురు."

డి భైరవమూర్తి,
(ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి),
మత్స్యసంవర్ధన శిక్షణశాల,
కాకినాడ—2.

2407 2407
REGISTERED NO 1251

డిండిగల్
చంద్రవిలాస్ కంపెనీవారు
తెలియపరచునది

మా కంపెనీ తయారు అని చెప్పి కొందరు వేరుమార్కు పొగాకును విక్రయము చేయుచున్నారని తెలియవస్తున్నది.
మా కంపెనీలో "మూడు చంద్రుడు" మార్కు తప్ప వేరు ఏ విధమైన మార్కు పొగాకును తయారు చేయుట లేదు అని గుర్తింపవలసినదిగా ఇందుమూలంగా ఎల్లరకు తెలియజేసు న్నాము.

M. K. Mohammed Musthafa Rowther & Bros.,
Head Office: Main Road, DINDIGUL. Phone: 212
Branch: No: 29, Bunder St., MADRAS - 1 Phone: 25338

NSF

వేలము నోటీసు

1973—74 సంవత్సరము తాలూకు పంటనుండి మా ఫ్యాక్టరీ ఫారములందు ఉత్పత్తి కాబడిన విత్తు (ప్రతి Kapas ఈ క్రింది పరిమాణములలో లేదా 4—7 74 వ సం 3 గంటలకు షాకార్‌నగర్, నిజామాబాద్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ నందలి ఫ్యాక్టరీ సెంట్రల్ ఆఫీసునందు బహిరంగ వేలము ద్వారా విక్రయింపబడును.

1 H—4 (ప్రతి ... 1090 క్వింటాల్సు
2 MUC—5 (ప్రతి ... 2420 క్వింటాల్సు

ఈ వేలమునందు ఆసక్తిగల వ్యక్తులు స్వయముగా హాజరు కావచ్చును లేదా యీ పాటలందు పాట పెట్టుటకు సంపూర్ణమైన అధికారముతో వారి ప్రతినిధులను పంపవచ్చును. పాటలో పాడదలచినవారు క్వింటాల్ ఒకటికి రు. 50 — వంతున పాటలో పాలొనుటకు ముందు డిపాజిట్ చేయవలెను. నిజయము పొందిన పాటదారు పాట ముగిసిన వెంటనే క్వింటాల్ ఒకటికి మరొక రు. 50/— వంతున చెల్లించవలెను లేదా మరునటి దినమున బ్యాంకింగ్ వేళ ముగియుటకు ముందుగా డిపాజిట్‌చేయుటకు అనుమతింపబడగలరు. మిగిలిన సొమ్ము 10 దినములలోగా చెలి లించవలెను.

ఇందుకు సంబంధించిన యితర షరతులు మరియు నిబంధనలు పొందగోరు వారు వారిని యీ క్రింది సంతకందారునుండినిని లేక మా హెడ్ ఆఫీసు, బ—1—174, షాకార్‌భవన్, నల్లకుంట రోడ్, హైదరాబాద్‌వారినుండిగాని ఉచితముగా పొందవచ్చును.

స్టోర్సు & పర్చేజ్ మేనేజర్,
ది నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
షాకార్‌నగర్, నిజామాబాద్ డిస్ట్రిక్టు, ఏ. పి.

AA NSF 38

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం — హైదరాబాదు

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము — రహదార్లు మరియు భవనములు
నెం. 46720/2/TA1/74—3 తేది. 14—6—74
నెం. 46720/12/1A/74—1 తేది 1—6—74 న జారీచేయబడిన

చిట్ టెండరు నోటీసు సవరణ

విషయం :— రోడ్డు — వరంగల్లు సర్కిల్ — బూర్గంపాడు — ఏటూరు నాగారం రోడ్డు మిగిలిన భాగపు నిర్మాణము.

సందర్భము :— ఈ ఆఫీసు నోటీసు నెం. 46720/2/TA1/74—1 తేది 1.6.74 పై సందర్భములో జారీచేయబడిన చిట్ టెండరు నోటీసు క్రింద చూపబడిన ప్రకారము సవరణ చేయబడినది.

పని పేరు	ధరావత్తు
(1) బూర్గంపాడు — ఏటూరు నాగారం రోడ్డు మిగిలిన భాగపు నిర్మాణము. 1వ రీచ్ కి.మీ. 6/8 నుండి 24/0 వరకు	రు. 22500 — చలాన లేక డి.డి. రూపములో
(2) —డిటో— 2వ రీచ్ కి.మీ. 24/0 నుండి 40/0 వరకు	రు. 30,000 — చలాన లేక డి.డి. రూపములో

క్లాస్ II కంట్రాక్టరు గూడా టెండరు పెట్టుటకు అర్హులు.

1. టెండర్ పత్రములు కొరకు దరఖాస్తు పెట్టుకొనుటకు పొడిగింపబడి తేది 29—6—74
2. టెండరు పత్రములు అమ్మకపు తేదీలు 8—7—74నుండి 12—7—74 వరకు
3. టెండరు నోటీసుకొనుటకు పొడిగింపబడి తేది 22—7—74

షరతులు— మిగిలిన నిబంధనలలో మార్పులేదు.

కె. కృష్ణమోహన్‌రావు,
చీఫ్ ఇంజనీరు,
రహదార్లు మరియు భవనములు.

మిశ్రా సోదరుల రాజీనామాతో బీహారులో ఆందోళన తగ్గిపోతుందట

పాట్నా, జూన్ 23: రైల్వే మంత్రి శ్రీ లలిత్‌నారాయన్ మిశ్రా, ఆయన సోదరుడు, రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగన్నాథ్‌మిశ్రా— ఇద్దరూ రాజీనామా ఇచ్చే పక్షంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షత కొనసాగుతున్న ఆందోళన తగ్గిపోగలదని కొత్తగా ఎన్నికైన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వైద్యనాథపాండే మొన్న బీహార్ శాసన పరిషత్తులో అన్నారు. వారు ఇరువురు రాజీనామా ఇచ్చే పక్షంలో, శ్రీ నారాయన్ పాలుమీయనటి ఆందోళనను ఉపసంహరించవని ప్రార్థించగలమని ఆయన అన్నారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ శాసనసభను రద్దుచేయాలన్న సర్వోదయ నాయకుని కోర్కెను తాను అంగీకరించకపోయినా, అవినీతి నిర్మూలనకు, ఇతర ఆర్థిక చిక్కుల పరిష్కారాన్ని ఆందోళన కారులు కోరడాన్ని తాను కాచుకలేమన్నారు. వారు అందుకు ఆందోళన జరపడం సబబే నన్నారు.

పొందను మంత్రులను తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ జగన్నాథమిశ్రా 'ఇందిరా బ్రిగేడ్'ను అభిమానిస్తున్నారని, ఇటీవల 'మ్యూనిస్ట్‌పూర్—సహర్సా—సౌన్' పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసన సభ్యునికు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలో వోటర్లను వేధించేందుకు 'ఇందిరా బ్రిగేడ్' సభ్యులు ఇద్దరిని అక్కడికి పంపించారని శ్రీ పాండే అన్నారు. అర్థిక మంత్రి శ్రీ దరోగా ప్రసాదరాయ్ ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు, యువకులలో తమ బహిరంగ ప్రసంగాలద్వారా వ్యవస్థీకరణ రేకెత్తిస్తున్నారని ఆరోపించారు.

శ్రీ నారాయన్‌కు సంబంధం ఉన్న వివిధ సంస్థల లెక్కలను ఇచ్చేందుకుగా ఆడిట్ చేయించకపోవడం అభ్యంతరంగా ఉన్నదని పాటకాంగ్రెస్ సభ్యుడు శ్రీ పశుపతికుమార్ ప్రబల్ అన్నారు. ప్రభుత్వ గ్రాంట్లపొందే ఇతర సంస్థల లెక్కలు ఆడిట్ చేయించే ఉద్దేశ్యం లేనందున ఆ పని ఇంతవరకు చేయలేదని, ఖర్చుడు అందుకు విన్నయించడం రాజకీయోద్దేశంతో చేసినదని అని తెలిసిపోయినే ఉన్నదని ఆయన అన్నారు.

"ఇందిరా బ్రిగేడ్"ను ప్రభుత్వంలో ఉన్నవారే ఏర్పాటు చేశారని మరో పాత శ్రీ లలిత్‌నారాయన్ మిశ్రా, ఆయన సోదరుడు, రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగన్నాథ్‌మిశ్రా— ఇద్దరూ రాజీనామా ఇచ్చే పక్షంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షత కొనసాగుతున్న ఆందోళన తగ్గిపోగలదని కొత్తగా ఎన్నికైన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వైద్యనాథపాండే మొన్న బీహార్ శాసన పరిషత్తులో అన్నారు. వారు ఇరువురు రాజీనామా ఇచ్చే పక్షంలో, శ్రీ నారాయన్ పాలుమీయనటి ఆందోళనను ఉపసంహరించవని ప్రార్థించగలమని ఆయన అన్నారు.

శాసనసభ రద్దు కోర్కెను మరోసభ్యుడు వ్యతిరేకించారు. బహుసంఘం, పాత కాంగ్రెస్, ప్రభుత్వ పక్షంలో ఒకవర్గము కలిసి దేశంలో సైనికపాలన ఏర్పడేందుకు తగు పరిస్థితులు కల్పించాలని ప్రయత్నిస్తున్నట్లు కమ్యూనిస్టు సభ్యులొకరు ఆరోపించారు. ఈ కుట్రను గురించి తమ పార్టీకి తెలుసునని, దక్షిణపక్ష ప్రతీపశక్తులను ఎదిరించడంలో తమశక్తి నంతటినీ వినియోగించి పోరాడగల దన్నారు. ఆ సాంఘిక శక్తులను ప్రభుత్వం అర్థమనస్కతోగాక, గట్టిగా అణచివేసే యుక్తి చూపుతుందని తాను కోరుకున్నారు. ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పరిస్థితిని యంత్రాంగం అమలు జరగనేలా స్థితిలో ఉన్నదని ఉపాధ్యాయ నియోజకవర్గ సభ్యుడు శ్రీ కైలాస్ సింగ్ వాదించారు. చర్చ ఇంకా పూర్తి కాలేదు.

విశ్వబ్రాహ్మణ విద్యాపీఠం విజ్ఞాన సభలు

తెనాలి, జూన్ 23: విశ్వబ్రాహ్మణ విద్యాపీఠం విజ్ఞాన సభలు తెనాలిలో శ్రీ ఎర్రోజు మాధవాచార్యుల అధ్యక్షతన జరిగాయి.

శ్రీయుతులు కొండూరి వీరరాఘవాచార్యులు, దారిశెట్టి వెంకటరామాచార్యులు, పులిపర్తి శరభాచార్యులు, తాడిచర్ల వీరరాఘవశర్మ, మునుగంటి కృపాచార్యులు, చాట్రోలు చిన్నయబ్రహ్మాంకవి, గోరస వీరబ్రహ్మాచార్యులు, పూసపాటి నాగేశ్వరరావు, పాపర్తి నాగభూర్మాచార్యులు, నిమ్మగడ్డ రామకోటేశ్వరశాస్త్రి, వంగపోలు ఆదిశేషశాస్త్రి, కోసూరి వెంకట చలపతిరావు ప్రభృతులు ప్రసంగించారు.

—:o:—

తుని ముఠా శామిక సంఘం

తుని, జూన్ 23: తుని ముఠాశ్రామిక సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది. ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయింది: శ్రీ వరదాబ్రహ్మానందం గౌరవఅధ్యక్షులు, శ్రీ ఈరంకి వెంకట్రావు అధ్యక్షులు, శ్రీ పెమ్మత్త జగ్గారావు ఉపాధ్యక్షులు, శ్రీ కె. వి. ఎస్. సోమయాజులు కార్యదర్శి, శ్రీ లంకిశెట్టి సత్యరాజు ఉపకార్యదర్శి, శ్రీ [illegible] శెట్టి నాగరాజు కోశాధికారి.

సూర్యలంక ఏర్‌ఫోర్స్ స్టేషన్‌వద్ద గల అడవిలో ఎండుకర్రలు, ముళ్ల పొదలు కొనుటకు బహిరంగ వేలము

పై వేలము ఏర్‌ఫోర్స్ స్టేషన్, సూర్యలంక, బాపట్ల (పోస్టు), గుంటూరు (జిల్లా) వద్ద 5 జూలై 1974వ తేది ఉ. 10 గంటలకు నిర్వహించబడును. ఏర్‌ఫోర్స్‌కు సంబంధించిన ప్రదేశములో విస్తరించి ఉన్నట్టి ఎండిపోయిన చెట్లు మరియు ముళ్ల పొదలను వేలము రోజున, స్టేషన్ సెక్యూరిటీ ఆఫీసరు యొక్క పూర్వానుమతితో తనిఖీ చేసుకొనవచ్చును. పాటలో పాల్గొనువారు రు. 300 లను ధరావతు నిమిత్తం వేలం పాట ప్రారంభమునకు ముందుగా చెల్లించవలెను. విజయము పొందిన పాట దారుడు వేలం ముగిసిన వెంటనే పూర్తి పాట మొత్తమును చెల్లించి సీనియర్ అకౌంట్స్ ఆఫీసరు నుండి రసీదు పొందవలెను. పరతులు, నిబంధనలు వేలమునకు ముందుగా తెలియపరచబడును. ఏ కారణము చూపకుండా వేలము పాట ఆపివేయుటకు లేక వాయిదా వేయుటకు లేక రద్దు చేయుటకు కమాండింగ్ ఆఫీసర్‌వారు హక్కు కలిగి ఉన్నారు.

జె. ఆర్డర్,
కమాండింగ్ ఆఫీసర్,
ఏర్‌ఫోర్స్ స్టేషన్,
సూర్యలంక.

విశాఖపట్నం జిల్లా పరిషత్తు
టెండరు నోటీసు

విశాఖపట్నము పోర్టు లేదా రైలు స్టేషను నుండి విశాఖపట్నము జిల్లా పరిషత్తు ఆఫీసు వందలి కేరు గోదామునకునూ, అచటి నుండి జిల్లాలో గల వివిధ పంచాయితీ సమితుల గోదాములకు (కేరు ఆహార పదార్థములు) రవాణా పనులు ఆయా గిడ్డంగులలో, లోడింగు మరియు అన్‌లోడింగ్ మరియు పేర్చి పెట్టు పనులతో సహా చేయుటకు లారీ యజమానుల నుండి 3—7—74 సా. 2 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇందుకు సంబంధించిన టెండరు పత్రములు కావలసినవారు విశాఖపట్నము జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి సెట్టు 1కి రూ.5—15పై వంతునవిశాఖపట్నము జిల్లా పరిషత్తు జనరలు నిధికి చలానా రూపములో చెల్లించి సదరు టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు తేది 22—6—74 నుండి 3—7—74వ.2 గంటల వరకు విశాఖపట్నము జిల్లాపరిషత్తు ఆఫీసునందు విక్రయింపబడును. దాఖలైన టెండర్లు తేది 3—7—74 సా. 4 గంటలకు ఆ సమయములో హాజరైయున్న టెండర్ల సమక్షమున జిల్లా పరిషత్తు కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని జిల్లా పరిషత్తు ఆఫీసునందు తెరవబడును.

(సం) ఎమ్. సెబాస్టియన్‌రాజు,
కార్యదర్శి,
జిల్లాపరిషత్తు, విశాఖపట్నము.
విశాఖపట్నము, తేది.20.6.74.

ఉదుటలయిన ఖైదీల సహాయ సంఘం

కర్నూలు, జూన్ 23: ఆంధ్రప్రదేశ్‌లో విడుదలయిన ఖైదీల సహాయ సంఘం రాయలసీమ ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది.

న్యూదయంగంధాలయ ఆవరణలో యీ దిగువ చిరునామాకు సంబంధించిగా కోరుతున్నారు:

గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విడుదలయిన ఖైదీల సహాయకసంఘం, సైదరాబాద్, జి. సత్యనారాయణ, సంక్షేమాధికారి, విడుదలయిన ఖైదీల సహాయ సంఘం కర్నూలు.

—:o:—

భీమవరంలో శ్రీ జగన్నాథరావుకు సన్మానం

భీమవరం, జూన్ 23: స్థానిక న్యాయవాది, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి శ్రీ తాడిమళ్ల జగన్నాథరావు యూరోప్ పర్యటించి వచ్చారు. న్యాయవాది సంఘంవారు సన్మానం చేశారు. కార్యదర్శి శ్రీ రాపాక గిరిరాజ వందన సమర్పణ చేశారు.

పశ్చిమ నిరోధక సంఘం శ్రీ పండూరి వేషశాయి అధ్యక్షతన సన్మానం చేశారు స్వ.వి.

—:o:—

విజయవాడలో ఉపాధ్యాయ పరిషత్తు

విజయవాడ, జూన్ 23: ఆంధ్రనాటక కళాసమితి వారి నెలసరి కార్యక్రమంగా వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో పద్మశ్రీ చేదాంతం సత్యనారాయణశర్మబృందం వారి ఉపాధ్యాయ పరిషత్తు 23వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ప్రదర్శిస్తారు. అతిథులకు ప్రవేశరుసుము రు. 3.

—:o:—

రావాడులో ఆలయ నిర్మాణం

తాడేపల్లిగూడెం, జూన్ 23: రావిపాడు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర ఆలయంకు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరామ్, ఆయన భార్య శ్రీమతి విశాలాక్షి శివరామ్ శంకుస్థాపన చేశారు. గ్రామస్థులు లక్ష రూపాయలు విరాళంతో ఆలయ నిర్మాణం చేస్తున్నారు. (స్వ.వి.)

—:o:—

గుడివాడలో ఒక యిలు దగ్ధం

గుడివాడ, జూన్ 23: పట్టణం 16వ వార్డులో బట్టలుల్లు అగ్నిప్రమాదమునకు గురిఅయినది. గుడివాడ అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఆ ప్రాంతమునకు వెళ్లి మంటలు ఆర్పివేశారు. (స్వ.వి.)

రాష్ట్రపతి ఎన్నికల వోట్ల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 23: రాష్ట్రపతిఎన్నికకి వోటువేసే వోటర్ల మండలి (ఎలక్టొరల్ కాలేజి) వోటింగ్ శక్తి 1969 లో రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిగినప్పటికంటే 2 లక్షల ఇరవై వేల వోట్లకు మించి పెరిగింది. ఇప్పుడు ఎన్నిక, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పదవి కాలపరిమితి ఆగస్టు 24 న ముగియనున్నది గనుక ఆలోగానే జరుపవలసివున్నది.

వోట్లు పెరుగుదలకి కారణం, క్రితంసారి రాష్ట్రపతి పదవికి ఎన్నికలు 1961 జనాభా లెక్కల ప్రకారం జరిగాయి. ఈసారి జరుగబోతున్న ఎన్నికలు 1971 జనాభా లెక్కల ప్రాతిపదికగా జరుగుతాయి.

ఈసారి నాల్గు కొత్త రాష్ట్రాల అసెంబ్లీలలో ఎన్నిక అయిన సభ్యులు కూడా వోటు చేయబోవటం గమనార్హం.

హిమాచల ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, త్రిపుర—యీనాల్గు రాష్ట్రములలో అసెంబ్లీలకు ఎన్నుకోబడిన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలలో వోటు చేస్తారు.

ఈసారి మరొక విశేషం గుజరాత్ అసెంబ్లీ రద్దయిపుండటం. ఇదివరలో పార్లమెంటులోను, రాష్ట్ర అసెంబ్లీలలోనూ కొన్ని స్థానాలు ఖాళీలు వుండేవిగాని, ఏ ఒక్క అసెంబ్లీ రద్దయి వున్నప్పుడు రాష్ట్రపతి ఎన్నిక జరుగలేదు.

వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం సమంగా వుండేట్లు చేయటానికి, రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య సమానత్వం సాధించడానికి, 1952 లో తొలిసారి రాష్ట్రపతి ఎన్నిక దగ్గరనుండీ ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న నిర్దిష్టమైన పద్ధతినే, గుజరాత్‌విషయంలో అనుసరించడం జరుగుతుంది. ఈ సంగతి ఇటీవల రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై సుప్రీంకోర్టు అభిప్రాయానికి నివేదించబడినప్పుడు ఎన్నికల కమిషన్ స్పష్టీకరించవలసి వచ్చింది.

ఆ నిర్దుష్టమైన పద్ధతి ఇది: రాష్ట్రపతి ఎన్నికలు పార్లమెంటు అసెంబ్లీల ఎన్నికలు అయిన సభ్యులు చేయగల వోట్ల సంఖ్యను నిర్ణయించటంలో, ఖాళీస్థానాలు వుండటంలో గానీ లేకపోవటంలోగానీ ప్రసక్తి లేకుండా, పార్లమెంటు, అసెంబ్లీల ఎన్నిక అయిన సభ్యుల సంఖ్యను పరిగణనలోకితీసుకోవటంజరుగుతుంది. అనగా, రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వోటర్ల నుండలి—ఎలక్టొరల్ కాలేజి—లోని సభ్యులు, మృతివలన గానీ, లేక, అర్హత కోల్పోవటంవలనగానీ, రాజీనామాచేశారనీ, అసెంబ్లీ కాలపరిమితి పూర్తి అయినప్పుడు లేక పూర్తి కాకుండానే రద్దవటంవలనగానీ వోటు చేయజాలని సందర్భంతో కూడా ఎలక్టొరల్ కాలేజికి సంబంధించి వోట్ల నిర్ణయంలో మార్పు వుండదు.

అస్సాం విషయంలో అరేగడ, అ తరువాత మేఘాలయ రాష్ట్రంగా రూపొందిన ప్రాంతంకి చెందిన సభ్యులు మూడుమర్లుగా రాజీనామాచేసినప్పుడు, ఎన్నికల సంఘం 1969 లో మొత్తం సభ్యుల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నది.

అదేరీతిగా ఇప్పుడు గుజరాత్‌లోనూ ఎన్నికల సంఘం అదే పద్ధతి అనుసరిస్తుంది. ఎన్నికల సంఘం, గుజరాత్ అసెంబ్లీకి 26 వేల 754 వోట్లు కేటాయించి వున్నది. అయితే, అసెంబ్లీ రద్దయి వున్నది కనుక సభ్యులు ఈ వోట్లు వినియోగించటం జరుగదు.

1969 లో రాష్ట్రము అసెంబ్లీల ఎన్నిక అయిన సభ్యుల సంఖ్య 3387 కాగా ఇప్పుడు 3654 అయింది. దానికి కారణం 4 కొత్త రాష్ట్రాలు ఏర్పడటం ఒకటి. అసెంబ్లీ స్థానాలు 1971 జనాభా లెక్కల అనంతరం అక్కడ ఎన్నికలు జరిగినవి కనుక పెంచు కొనటం గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుటకు ముందు జరిగినప్పుడు స్థానాల సంఖ్య 168 నుండి 182 కి పెరుగుతుంది. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి గుజరాత్ స్థానాలను 182 గా ఎన్నికల పరిగణన లోకి తీసుకున్నది. ఈసారి రాష్ట్రపతి ఎన్నికకు మొత్తం వోట్లు 10 లక్షల 82 వేల 8 వందల ఎనభై ఆరు అవుతాయి.

వాటిలో 541441 పార్లమెంటు ఉభయ సభల ఎన్నిక అయిన సభ్యులకు కేటాయించారు. రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నిక అయిన సభ్యులకి 541 415 కేటాయించారు.

1969 లో మొత్తం వోట్లు 861695 కాగా అసెంబ్లీలకు, అప్పుడిరో మొత్తం 14 రాష్ట్రాలు, 430847 పార్లమెంటు ఉభయ సభలకు 430,848 కేటాయించబడినవి.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కేటాయించిన ఓట్లు

అసెంబ్లీకి మొత్తం స్థానాలు 28 వోట్లు రావటం 152 కేటాయించబడిన వోట్లు 43624.

లోక్‌సభ కి మొత్తం 521 వోట్లు రావటం 72 కేటాయించిన వోట్లు 345641 రాజ్యసభ: మొత్తం సీట్లు 230. వోట్లు రావటం 721 కేటాయించబడిన వోట్లు 165830 విధాన రాష్ట్రపతులు అసెంబ్లీ సెంబ్లీ మొత్తం సీట్లు 4405 మొత్తం కేటాయించబడిన వోట్లు 1082336.

జయప్రకాశ్‌కు కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ శర్మ సవాలు

భోపాల్, జూన్ 23: కాంగ్రెసు మంత్రులపై నిర్దిష్టమైన ఆరోపణలు చేయవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్‌శర్మ శ్రీ జయప్రకాశ్ నారాయణకు సవాలు చేశారు. అలాంటి ఆరోపణలు చేస్తే వాటిని నిరాధారమని ఏర్పాట్లు జరుగుతాయని అయన హామీ యిచ్చారు.

డా. శర్మ నిన్న భోపాల్ ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నారాయణ్ యిటీవల ఒక వార్తాపత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో చేసిన ఆరోపణలు చెప్పుడు మాటలు ప్రాతిపదికగా చేసినవిట్టివని, ప్రజాస్వామ్య నియమాలయందు విశ్వాసంకల శ్రీ నారాయణ్ ఇంతటి వైఖరి అనుసరించడం దురదృష్టకరమని అన్నారు.

ముఖ్యులయిన వ్యక్తులను అప్రతిష్టపాలు చేసేందుకు ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పదేపదే అస్పష్టమైన ఆరోపణలు చేయడం పరిపాటి అనీ, ఇది హిట్లర్ కాలంలో ఫాసిస్టు కార్యకలాపాలను గుర్తుకు తెస్తున్నాయి అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

ఉపన్యాసకుల వైఖరి

అలహాబాద్, జూన్ 23: తమ విజ్ఞప్తిని పురస్కరించుకుని రాజీనామా చేసిన శాసన సభ్యుల స్థానాలకి కొత్తవారిని ఎన్నుకునేందుకు బీహారులో జరగనున్న ఉపఎన్నికలను ప్రజలు బహిష్కరించేట్లు చేయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించగలవని భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ నానాజీదేశముఖ్ నిన్న ఇక్కడ తెలిపారు.

ఎన్నికను బహిష్కరించవలసిందన్న విజ్ఞప్తిని భాతరు చేయకుండా నామినేషను పత్రాలు దాఖలు చేసే అభ్యర్థుల ఇళ్ల వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించగలమని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు.

12 మంది జనసంఘం సభ్యులు ఆరుగురు ఎస్.ఎస్.పి. సభ్యులు, ఒక అధికార కాంగ్రెసు సభ్యుడు శాసనసభ సభ్యత్వానికి రాజీనామాలు యివ్వడంవల్ల ఉపఎన్నికలు జరగవలసిన అవసరత ఏర్పడింది.

ఉప ఎన్నికలను గూర్చి ప్రతిపక్షాలు ఇక్కడ సమాలోచనలు జరిపాయి.

ఎస్. ఎస్. పి. నిర్ణయం

పాట్నా, జూన్ 23: జులై 18వ తేదీన జరుగనున్న రాష్ట్ర శాసనసభ ఉప ఎన్నికలను బహిష్కరించాలని బీహార్ ఎస్ ఎస్. పి. నిర్ణయించుకున్నదని పార్టీ కార్యదర్శి శ్రీ రవీంద్ర బిలాస్‌పాస్వాన్ చెప్పారు.

ఉప ఎన్నికల నిర్వహణను వ్యతిరేకిస్తూ సత్యాగ్రహం, ధర్నా జరపాలని కూడా పార్టీ నిశ్చయించుకున్నట్లు శ్రీ పాస్వాన్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు.

భూదాన యజ్ఞ సంఘ కార్యదర్శి ఆరోపణ

పదేపదే అభ్యర్థించినప్పటికీ ప్రభుత్వం ఆడిటర్లు గత నాల్గు సంవత్సరాలలో భూదాన యజ్ఞ సంఘం అకౌంటులను తనిఖీ చేయలేదని ఆ సంఘపు కార్యదర్శి శ్రీ ఎస్. పి. సింగ్ నిన్న ఆరోపించారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌కు సంబంధం ఉన్న సంస్థ అకౌంటులను ఆడిట్ చేసేందుకు వరకు ఆ సంస్థకు ప్రభుత్వం గ్రాంట్లను నిలిపివేయడం జరుగుతుందని బీహార్ ఆర్థిక మంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ మొన్న శాసనసభలో చేసిన ప్రకటనపై వ్యాఖ్య నిస్తూ శ్రీ సింగ్ ఈ ఆరోపణ చేశారు.

శ్రీ నారాయణ్ ఆ సంస్థలో ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రిమాదిరిగానే మామూలు సభ్యుడు మాత్రమేనని శ్రీ సింగ్ తెల్పారు.

అలాంటప్పటికీ భూదాన యజ్ఞ సంఘం అకౌంటుల్లో ఎప్పటికప్పుడు పూర్తిగా వ్రాయబడి, తనిఖీకి సిద్ధంగా ఉన్నాయి అని ఆయన చెప్పారు.

డాక్టరు-కబుర్లు

అడిసల్ గ్రంథులు ఎక్కువగా పనిచేయుటం వల్ల ఏర్పడే రోగాలు

అడ్రినల్ గ్రంథులు ఎక్కువగా పనిచేయుటం వల్ల, ఈ గ్రంథుల లోని విభాగములలో ఉత్పత్తియ్యే హార్మోనుల ప్రభావం వల్ల వేర్వేరు లక్షణాలు కనబడతాయి.

అడ్రినల్ కార్టెక్స్‌లోని అన్ని పొరలు, ఎక్కువగా పనిచేయుట, కార్టిసోల్ లేదా హార్మోను ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల ఆండ్రోజన్లు (పురుష లక్షణాలు కలుగజేసే హార్మోనులు) ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ఈ రోగం ఆడవారికి వచ్చినప్పుడు మగవారి లక్షణాలు — గొంతు మారుట, మీసము ఎండిపోయుట, స్త్రీలకు ఎక్కువగా రావటం — మొదలయినవి కనబడతాయి.

కార్టెక్స్‌లోని మొదటిపొరలు మాత్రమే ఎక్కువగా పనిచేయుట జరుగుట కూడా 'కార్టికో స్టిరాయిడ్' ఎక్కువ అవుటవల్లనే. ఈ హార్మోను 'మినరలో కార్టికాయిడ్' (జీవకణములు) ఎక్కువ పనిచేయుట జరుగుతుంది. దీనివల్ల 'కార్టిసోన్' అనే హార్మోను ఉత్పత్తి, 'అల్డిస్టిరాన్ సిన్‌డ్రోమ్', అనోగోనిమ్ గ్రంథులు. ఈ రోగం స్త్రీలకు

అక్రమ వర్తక నిరోధానికై ప్రభుత్వానికి ఇతోధిక అధికారాలు: ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, జూన్ 23: బ్లాక్‌మార్కెటింగ్, అక్రమనిల్వలు, అక్రమబాధ్యతను శక్తిమంతంగా ఎదుర్కొనేందుకు 1955 అత్యవసర వస్తు శాసనం లోని కొన్ని నిబంధనలను కఠినతరం చేస్తూ రాష్ట్రపతి నిన్న ఆర్డినెన్స్ జారీ చేశారు.

ప్రత్తి, లేదా దుని వస్త్రాలు, ఆహారధాన్యాలు, కాటమూనెత్తనాలు, కాటమూనెలు మందులకు సంబంధించిన నేరాలకు క్రమంగా విధారణ జరపడానికి ఈ ఆర్డినెన్స్ ఉపకరిస్తుంది.

అత్యవసర వస్తువుల కొనుగోలు, అమ్మకాలను కేంద్ర మంత్రిత్వశాఖ తన వారాంతంలో ఆమోదించినట్లయింది. ఆ వివరాలు త్వరలో రాష్ట్రపతి ఆర్డినెన్స్‌లో పొందు పర్చబడ్డాయి.

జూలై 22న అనగా నేటికి సరిగా నెలరోజుల తర్వాత పార్లమెంట్ సమావేశమవుతున్నది. దానికోసం వేచి వుండకుండా ఆర్డినెన్స్ ద్వారా అధికారాలు చేపట్టడం అవసరమని ప్రభుత్వం భావించింది.

అత్యవసర వస్తుశాసనం క్రింద అన్నివేరాలను యిప్పుడు క్రిమినల్ ప్రాసీజర్‌కోడ్ క్రింద పరిగణించవచ్చిన బామీనుకు లక్ష్యం అనక్షం అయిన నేరాలుగా చేయడం జరిగింది.

ప్రత్తి లేదా ఉన్ని వస్త్రాలు, కాటమూనెలు గింజలు, కాట మూనెలు సూ ఆహార పదార్థాలు, మందులకు సంబంధించిన అన్ని నేరాలను క్రమక్రమ పద్ధతిలో నిదారించాలని ఈ పత్రికా ప్రకటన పేర్కొన్నది.

జయప్రకాశ్‌తో ఎస్. ఎస్. పి, జనసంఘ్: నాయకుల చర్చలు

అలహాబాద్, జూన్ 23: ఇద్దరు ప్రతిపక్షనాయకులు శ్రీ రాజనారాయన్ (ఎస్. ఎస్. పి.), శ్రీ నానాదేశ్‌ముఖ్(జనసంఘ్)లు నిన్నటిరోజు శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌తో సమావేశం జరిపి, బీహార్‌శాసన సభ రద్దుకు అనలంబించవలసిన భవిష్యత్ వ్యూహాన్ని రూపొందించే విషయమై చర్చించారు.

చర్చల స్వరూపాన్ని గురించి సర్వోదయ నాయకుడు వెల్లడించలేదు.

బీహార్‌లో "ప్రజావెల్లువ"లో శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌ను తమ నాయకునిగా స్వీకరించడం తాము ఆమోదించినట్టు ఇద్దరు ప్రతిపక్ష నాయకులు తెలిపారు.

బీహార్ ఉద్యమాన్ని పూర్తిగా విరమించడంతో ఏ విషయంపైనైనా శ్రీ నారాయన్ తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి వుండగలమని కూడా వారు చెప్పారు.

బీహార్ ఉద్యమానికి నాయకత్వం వహించడానికి సర్వోదయ నాయకుడు అంగీకరించినందుకు తాను సంతోషిస్తున్నానని, ఇప్పుడు ప్రజలు ఆయన నాయకత్వాన్ని ఆమోదించాలని శ్రీ రాజనారాయన్ అన్నారు.

రాష్ట్రశాసన సభ రద్దుఒక్కటే ఇప్పుడు తమముందువున్న సమస్యలని, గవర్నర్ ప్రభుత్వం పైదొంగలాటని, ప్రతిపక్షాలకు చెందిన శాసన సభ్యులంతా రాజీనామాచేయాలని శ్రీ రాజనారాయన్ అన్నారు.

బీహార్ ఉద్యమం విజయవంతంచేయడానికి శ్రీ జయప్రకాశ్ అన్ని పక్షాల సహాయ సహకారాలను కోరారని, తాను తన పార్టీపూర్తి మద్దతు ప్రకటించానని, శ్రీ జయప్రకాశ్ బీహార్‌లోని అన్ని ప్రతిపక్షాల నాయకునిగా కూడా తాను అంగీకరించానని ఆయనచెప్పారు.

బీహార్‌నుంచి బహిష్కరింపబడిన శ్రీ రాజనారాయన్, శ్రీ జయప్రకాశ్ ఆదేశించినచో, తాను ఈ నిషేధాలను ఉల్లంఘించి బీహార్ వెళ్ళగలనని చెప్పారు.

గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ రాజభవన్‌లో వేదపండితులు సన్మానిస్తున్న దృశ్యం

రసాయనాలు సూర్య కిరణాలతో దొంగనోట్ల తయారీ: ముఠా అరెస్టు

బెంగుళూరు, జూన్ 23: రసాయనాలు, సూర్యకిరణాల సహాయంతో దొంగ నోట్లను తయారు చేసే ముఠాను పోలీసులు పట్టుకొన్నారు.

ఈ సందర్భంగా ఒక చిత్రకారుడితోపాటు అరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పది 100 రూపాయలు, పదిహేను 20 రూపాయల దొంగ నోట్లను పోలీసులు పట్టుకున్నారు.

పోలీసు డి. ఐ.జి. శ్రీ అల్బర్ట్ మనోరాజ, సూపరింటెండెంట్ శ్రీ కృష్ణమూర్తి రాజ నిన్న విలేకరులతో ప్రసంగిస్తూ ఈ దొంగ నోట్లు అచ్చంగా మామూలు నోట్లవలె ఉన్నవనీ, ఖరీ దొంగ నోట్లు లభ్యమైనా అని నిర్ణయించడానికి నాసిక్ నుండి ఒక నిపుణుడిని రప్పించవలసి వచ్చిందనీ వివరించారు.

ఈ దొంగ నోట్లను తయారుచేయడానికి సెన్సిటైజ్డ్ పేపర్, ఫోటోగ్రాఫిక్ కాగితం ఫెరిక్ అమోనియం సైట్రేట్, సైక్లో హెక్సాక్లోరైడ్ డిస్టిల్డ్ నైట్రేట్ ఒక చిన్నబెరుకుమీద, గాలి ప్రవేశం అతి సూక్ష్మంగా లోపలు బ్లాకులను పోలీసులు పట్టుకున్నారు.

అరెస్టయినవారిలో ఒక వ్యక్తి సంవత్సరం నుండి ఈ కొత్త పద్ధతిలో నోట్లను తయారుచేయడంపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

నేరాల మధ్యలో ఒక వ్యక్తి రెండు 20 రూపాయల దొంగ నోట్లను ఒక మామూలు నోటును కలిపి ఒక వర్తకుడికి యివ్వగా ఆ వర్తకుడు మోసం అనుమానించక వాటిని తీసుకున్నాడని పోలీసు డి. ఐ. జి. చెప్పారు. ఆ తర్వాత ఆ వర్తకుడు దొంగ నోట్లను పసిగట్టి వాటిని తగులబెట్టాడట. దొంగ నోట్లను యిచ్చిన రెండుసార్లా అతడ్ని పోలీసులకు పట్టి యిచ్చినట్లు అప్పటి నుండి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు డి. ఐ. జి. చెప్పారు.

టి. ఎన్. సి. సి. నాయకత్వం మార్పు: అసమ్మతివర్గం విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 23: రాష్ట్ర నాయకత్వం మారాలని తమిళనాడు కాంగ్రెసులో ఒక వర్గంవారు కోరారు.

తమిళనాడుకు చెందిన నలుగురు కాంగ్రెసు ఎం. పి. లు కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్ శర్మకు నిన్న రాత్రి పంపిన ఒక టెలిగ్రాంలో ఈ సూచన చేశారు. ఆ టెలిగ్రాం నకలును ప్రధాన మంత్రికి కూడా పంపారు.

మాజీ కేంద్రమంత్రి శ్రీ ఒ. వి. అళగేశన్, శ్రీ ఆర్. వి. స్వామినాథన్, మాజీ రాష్ట్రమంత్రి శ్రీ జి. భూవరాహన్, శ్రీ ఎం. ఆర్. లక్ష్మీనారాయణరెడ్డియార్ ఈ టెలిగ్రామ్‌మీద సంతకాలు చేశారు.

నేడు జరగవలసిన టి. ఎన్. సి. సి. కార్యవర్గం ఎన్నికలను వాయిదా వేయవలసిందని అధిష్ఠాన వర్గం నుంచి వచ్చిన ఆదేశం వల్ల, ఉత్పన్నమయిన పరిస్థితిని పరిశీలించేందుకు అసమ్మతివర్గం కాంగ్రెసు వాదులు నిన్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎ. భక్తవత్సలం ఇంట్లో సమావేశమయి చర్చలు జరిపిన అనంతరము కాంగ్రెసు అధ్యక్షునకు టెలిగ్రామ్ పంపడం జరిగింది.

పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎ. రామయ్య సహా స్థానిక నాయకులపై అసమ్మతి వర్గీయులకు అసహ్యం కలిగిందనీ, నాయకత్వం మారాలని వారు కోరుతున్నారనీ, సమావేశానంతరము శ్రీ భక్తవత్సలం పి. టి. ఐ. కి తెలిపారు.

రాష్ట్ర పార్టీ నాయకత్వం సభ్యులలో అధికసంఖ్యాకుల విశ్వాసాన్ని కోల్పోయిందని టెలిగ్రాం పంపినవారు కాంగ్రెసు అధ్యక్షునకు తెలియజేశారు.

"పార్టీని పటిష్టం చేయడంలో కంటే వర్గాలు కట్టడంలో నాయకత్వం ఎక్కువ ఆసక్తి చూపుతున్నది. దీనివల్ల రాష్ట్రంలో కాంగ్రెసు కార్యక్రమాలకు హాని కలిగి, కాంగ్రెసు కార్యకర్తలలో నైరాశ్యానికి దారి తీసింది అని వారు వివరించారు.

రాష్ట్ర పార్టీ అధ్యక్షునిపైనా, ఇతర కార్యవర్గ సభ్యులపైనా, అవిశ్వాస తీర్మానం గూర్చి చర్చించేందుకు పి.సి.సి. ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిందిగా శ్రీ రామయ్యను లిఖితపూర్వకంగా అర్థించినట్లు అసమ్మతివర్గం పి.సి.సి. సభ్యుడు శ్రీ సి. రత్నవేలు చెప్పారు.

ఈ అభ్యర్థన పత్రంపై ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో అధిక సంఖ్యాకులు సంతకాలు చేశారని శ్రీ రత్నవేలు అన్నారు.

—:o:—

లే పట్టణానికి ప్రధాని ప్రయాణం రద్దు: ప్రజలకు ఆశాభంగం

శ్రీనగర్, జూన్ 23: లే పట్టణానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రయాణం రద్దు కావడం వల్ల, ఆమెకు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి వచ్చిన వేలాది లడక్ ప్రజలకు నిరాశాభంగం కలిగిందని ఇక్కడకు అందిన టెలిఫోన్ సమాచారం తెలుపుతోంది.

చాలామంది లామాలు మరో ఎందరో ప్రజలు వైమానికులు నడిపే ఈ విమానం విమానాశ్రయానికి వచ్చారనీ, లేదు అయినా ప్రధానమంత్రి లడాక్‌రాగలిగేయుకు మేఘాలు తొలగి పోయి వాతావరణం మెరుగుపడాలనీ పలువురు బహుదుల్లు ప్రార్థనలు జరుపుతున్నారని సమాచారశాఖ సహాయమంత్రి టాకూర్ రణధీర్‌సింగ్ లే పట్టణంనుంచి పి. టి. ఐ. కి. టెలిఫోన్‌లో తెల్పారు.

శ్రీనగర్, జూన్ 23: పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి (కాశ్మీర్ ప్రాంతం) శ్రీ ఎం. ఎస్. కర్నల్ ఈ విషయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిలో అరగంటసేపు చర్చలు జరిపారు.

చిటగాంగ్ జిల్లాలో వర్షాలు: 22 మంది మృతి

ఢాకా, జూన్ 23: చిటగాంగ్ జిల్లాలో మూడు రోజులపాటు కురవనున్న వర్షాలవల్ల 22 మంది మరణించారు. కాక్స్ బజార్‌లో వరదనీటిలో తండ్రీకొడుకులు కొట్టుకుని పోయారు.

పత్రికల యాజమాన్యం వికేంద్రీకరణ: కేంద్ర మంత్రి విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 23: వార్తాపత్రికల యాజమాన్యం వికేంద్రీకరణ జరగాలని కేంద్ర సమాచార ఉపమంత్రి శ్రీ ధరమ్ వీరోసిన్హా నిన్న విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ 53వ జన్మదినోత్సవం సభలో కేంద్ర ఉపమంత్రి ప్రసంగిస్తూ యితరత్రా వ్యాపారంలో ఆసక్తిగల సంస్థలు వార్తాపత్రికలపై ఆజమాయిషీ చేస్తున్నాయి అని అన్నారు. ఈ పరిస్థితిని ప్రతిఘటిస్తూ జర్నలిస్టులు జరుపుతున్న ఉద్యమం జయప్రదం కాగలదని తాము ఆశిస్తున్నట్లు మంత్రి అన్నారు.

—:o:—

కొత్త ఎరువుల విధి: కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 23: ఎరువుల సమతూకపు విధిపేరును కేంద్రం నిన్న అధికారికంగా ఒక విధిని ఏర్పాటు చేస్తూన్నట్లు ప్రకటించింది.

ఇటీవల దేశీయ ఎరువుల ధరలుపెంచిన కారణంగా వచ్చే అదనపు మొత్తాలను యీ నిధికి జమచేస్తారు. దేశీయ ఎరువులలో యూరియాకు టన్నుకు 610 రూపాయలు, అమోనియం సల్ఫేటుకు టన్నుకు 195 రూపాయలు, కాల్షియం అమోనియం నైట్రేట్‌కు 295 రూపాయలుమినహాయింపుంటుంది. ఈ మేరకు వీటికి ఎక్సైజు సుంకాన్ని కూడా మినహాయించారు.

దిగుమతిచేయబడిన యూరియా ఎరువు టన్నుకు 2800 రూపాయలుకాగా దేశీయ ఎరువు 1390 రూపాయలుండేది. ఇప్పుడు దేశీయ ఎరువుధరపెంచి, విదేశీ ఎరువుధర తగ్గించి రెండింటివెలను టన్నుకు 2000 లుగా నిర్ణయిస్తారు. ఇలాగే ఎగిలిన ఎరువులలో కూడాసర్దుబాటు చేశారు.

భారత్ అణుశక్తి పరీక్షలో కెనడా రియాక్టర్ వినియోగం

అటావా, జూన్ 23: గత మే 18వ తేదీన భారత్ జరిపిన అణుశక్తి పరీక్షలో తమ రియాక్టర్‌ను కూడా వినియోగించుకొన్నట్లు భారతప్రభుత్వము ఒప్పుకున్నదని కెనెడా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

అణుశక్తి పరీక్షలో ఉపయోగించే ప్లుటోనియం ఇంధనం కోసం తమ రియాక్టర్‌ను భారత్ వినియోగించుకున్నదని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెల్పుతూ కెనెడా విదేశాంగ శాఖ అటావాలోని భారత హైకమిషనర్‌కు ఒక పత్రం పంపింది.

కొలంబో ప్రణాళిక (1950) క్రింద కెనెడా ఈ రియాక్టరును భారత్‌కు అందజేసింది. అయితే ఈ రియాక్టరును భారత్ నినియోగించుకున్నప్పటికీ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు కాదు.

జూలై 8న రాజ్యసభలో ఒక స్థానానికి ఉపఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 23: పంజాబ్‌నుంచి ఎన్నికైన శ్రీమతి సీతాదేవి మృతి వల్ల, రాజ్యసభలో ఏర్పడిన ఖాళీకి జూలై 8 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

నామినేషన్లు దాఖలుచేయడానికి జూన్ 28 వ తేదీ చివరిరోజు. జూన్ 29 వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 1974 జూలై 1 వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

వోటింగ్ జూలై 8 వ తేదీ ఉదయం 10 గంటలనుంచి 3 గంటలవరకు జరుగుతుంది.

కూలిపని నిరాకరించిన హరిజనులపై దాడి

బల్లియా, జూన్ 23: పొలంలో కూలిపని చేయటానికి నిరాకరించినందుకు ఒక హరిజన కుటుంబంలోని నలుగురు వ్యక్తులను అగ్ర కులాలవారు నిర్దాక్షిణ్యంగా కొట్టి చారి గుడిసెను తగులబెట్టిన సంఘటన వెలియువచ్చింది.

షెదాన్‌పట్టి గ్రామంలో యీ సంఘటన జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

302 పరుగులకు భారత్ జట్టు ఆలౌట్

లండన్, జూన్ 23: భారత, ఇంగ్లండ్ జట్ల మధ్య లార్డ్స్‌లో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో నిన్న మూడవ రోజున భారత్‌జట్టు టాలిఇన్నింగ్స్‌లో 302 పరుగులకు అంతా పుటయ్యారు. అంతకుముందు ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 629 పరుగులు చేసింది.

కాశ్మీర్ సరిహద్దులో ఘర్షణలు మామూలే

న్యూఢిల్లీ, జూన్ 23: కాశ్మీర్‌లో యిటీవల పాకిస్తానీ సేనలతో సరిహద్దులో జరిగిన ఘర్షణ అసాధారణమైనదేమీకాదని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న తెలిపారు.

గ్రెనేడ్లు మధ్యాహ్నమిందు సమావేశంలో ప్రశ్నలకు జవాబిస్తూ, యిరువైపులా స్నేహితులుపుండడంవల్ల ఏ కారణం లేకుండానే ఒక్కొక్కసారి యిలాటివి జరుగుతూ వుంటాయని ఆయన అన్నారు.

బలహీన వర్గాలకు రైల్వే ఉద్యోగాలు: మంత్రి కొత్త సూచన

న్యూఢిల్లీ, జూన్ 23: రైల్వేలో ఉద్యోగాలు యిచ్చే సమయంలో బలహీన వర్గాలవారికి తగు ప్రాతినిధ్యం యివ్వాలని రైల్వే సర్వీసు కమీషను అధ్యక్షులకు రైల్వే మంత్రి శ్రీ లలిత్‌నారాయన్‌మిశ్రా నిన్న సలహా యిచ్చారు.

రైల్వే సర్వీసు కమీషన్‌ల అధ్యక్షుల సమావేశంలో మంత్రి నిన్న ప్రసంగిస్తూ వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులయిన షెడ్యూలు తరగతి షెడ్యూల్ కులాల అభ్యర్థులకు వ్యక్తిత్వ పరీక్షలో నిబంధనలను మినహాయించి, ఎన్నిక అయిన యీ వర్గాల అభ్యర్థులకు సమగ్రముగా శిక్షణ యివ్వాలని సూచించారు.

ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంపుదల: ఎక్కువవిస్తీర్ణంసాగు

సంగారెడ్డి, జూన్ 23: ఘనపూర్ ఆనకట్ట ఎత్తుపెంచి, ఎక్కువ భూమి సాగుకు వీలుగా కాలువలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు టెక్‌మల్ బహిరంగ సభలో చెప్పారు. 1905 లో ముంబైరాజధానిపై ఘనపూర్ ఆనకట్ట నిర్మించారు ప్రస్తుతం 11,531 ఎకరాలు సాగు అవుతోంది.

రాష్ట్రానికి కేంద్రం రు. 90 కోట్లు కేటాయించిందని, విద్యుదుత్పత్తి, ఇరిగేషన్ కార్యక్రమాలకు ఎక్కువగా యీ మొత్తాన్ని వెచ్చిస్తారని ఆయన అన్నారు.

ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం రు. 1.6 కోట్లు కేటాయించింది. హరిజనులు, బలహీనవర్గాల పరిస్థితి మెరుగుదలకు పెక్కు పథకాల కోసం కూడా ఇంచుంచి వెచ్చిస్తారు.

సమితి అధ్యక్షుడు, శ్రీ కె. సంగమేశ్వర రెడ్డి స్వాగత పత్రం సమర్పించారు. దేవదారు ప్రాజెక్టు నిర్మించాలని శాసన సభ్యుడు, శ్రీ కె. రామచంద్రరావు కోరారు. జిల్లాకు పరింతగా నిధులు కావాలని శ్రీ పి. రామచంద్రారెడ్డి సం. ఎల్. ఎ. కోరారు.

పట్టభద్ర లెజిస్లేటివ్ ఎంగేజ్‌మెంట్ సభలకోసం గుర్తింపుకార్డు శ్రీ రాజ నరసింహ కోరారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ అల్లా నారాయణ రెడ్డి, శ్రీ పి. నరసింహారెడ్డి, గ్రామీణ నిర్మాణ సభ్యులు కావాలని కోరారు.

ముఖ్యమంత్రి ఘనపూర్ ఆనకట్ట స్థలాన్ని సందర్శించారు. జూనియర్ కాంట్రాక్టర్ ఇంజనీరు శ్రీ రామచంద్రరావు ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు. శాసనసభ్యులు శ్రీ కె. రామచంద్రరావు మెదక్ సమితి అధ్యక్షులు శ్రీ కె. సంగమేశ్వరరెడ్డి, కార్యదర్శి శ్రీ మహమూద్‌అలీ, పోలీసు అధికారులు శ్రీ అంజనేయులు రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

మెదక్‌లో గ్రామ భారతి కేంద్రాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. షెడ్లకు రు. 26 వేలు మంజూరు చేశారు. జిల్లా ఎయిడ్ పాటశాల భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం జరిపారు.

జయప్రకాశ్ హెచ్చరిక

అలహాబాద్, జూన్ 23: బీహారులో ప్రస్తుతం నడుస్తున్న ప్రజా ఉద్యమం విఫలమైతే దేశాన్ని నియంతృత్వం నుండి ఎవరూ రక్షించలేరని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ విన్నవించుకున్నారు.

"అలహాబాద్ ధన్య పౌరుల సంఘం జరిపిన సమ్మాన సభలో శ్రీ జయప్రకాశ్ ప్రసంగిస్తూ యీ ఉద్యమాన్ని అహింసాయుతంగానైనా, హింసాయుతంగానైనా విజయవంతం చేయవచ్చునని అన్నారు.

—:o:—

విజయవాడలో నర్సరీ పాఠశాల

విజయవాడ, జూన్ 23: శేఖర్ నర్సరీ ప్రాథమిక పాటశాలకు శ్రీ బయ్యన భీమయ్య ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బయ్యన పేర రాఘవరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ వరదా వెంకటేశ్వరరావు, శ్రీమతి కోలా రత్నమాలారావు, శ్రీ కొంకిమిల్ల నాగభూషణరావు, శ్రీ ఎల్. విరంజీవిరావు ప్రసంగించారు.

ప్రిన్సిపాల్ ఎ. ఎస్. మణి విద్యాలయం ఆశయాలకు వివరించారు. శ్రీ ఎ. అప్పారావు వందన సమర్పణ చేశారు.

—:o:—

గంజాయి స్వాధీనం: ముగ్గురి అరెస్టు

కాకినాడ, జూన్ 23: పోలీసుసబ్ ఇన్స్పెక్టరులు శ్రీ పి. ఎ. రావు, శ్రీ వెంకయ్యల తోడ్పాటుతో ఎస్. ఐ. అప్పారావు సూపరింటెండెంట్. శ్రీ కె. ఎస్. రావు రామభువలం గ్రామంలో దాడి చేసి రు. 30 వేల విలువగల గంజాయి పట్టుకున్నారు. ఈ సందర్భంలో ముగ్గురిని అరెస్టు చేశారు. దర్యాప్తు సాగుతున్నది.

పెకింగ్‌లో పోస్టర్ల ఉద్యమం తీవ్రత: సైన్యంపై ఆరోపణలు

పెకింగ్, జూన్ 23: ఇక్కడ గోడలపై కాగితాలు అతికించే ఉద్యమం మొన్న తీవ్ర రూపం ధరించింది. స్థైర్యంలోని రాజకీయ శాఖ నాయకులను విమర్శిస్తూ ఇవి వెలువడ్డాయి. ఈ పోస్టర్లు 16 దాకా కనిపించాయి. ఈ సారి ఇవి విప్లవ సంఘం పేరిట ప్రత్యక్షమయాయి.

చెయిర్మన్ మావో తదితర అగ్రనాయకులు నవసిస్తూపుంటారని చెప్పబడుతున్న "మంగ్ నాంహై" రాజప్రాసాదం సమీపాన నగర సరిహద్దు గోడపై ఇవి అతికించబడి వున్నవి.

ఈ పోస్టర్లు రచయిత చాంగ్ లి షెంగ్ సైన్యంలోని రాజకీయ నాయకులను 'లిన్-పియావో' మద్దతుదారులకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రస్తుత ఉద్యమంలో ఏ వైపు వున్నారు నిర్ణయించారు. ప్రజలు, పార్టీ, సైన్యం, జాతీయతవున్న వుండవలసిందిగాను, లిన్‌పియావో, ఆయన అనుచరుల పలుకు బడిని నిర్మూలించి చేయవలసిందిగాను కోరారు. 'లేక--మీకు వేరే ఏదయినా అలోచనలు వున్నాయా? అడిగారు.

ప్రజలను అణచి వేసేందుకు ఈ రాజకీయ శాఖ ఇటీవల తమ ప్రతినిధులను పంపినట్లు ఆరోపించారు. సాంస్కృతిక విప్లవం అనంతరం ప్రజల నడుమ తమకు తిరిగి గౌరవం, మర్యాదా దక్కించలేమని విప్లవ సమయంలో తమపై అక్రమంగా నేరాలు చేయబడినవని పేర్కొన్నారు. తమను అరెస్టుచేసి, బాది, చాలా హింసించారని, కొన్ని తీర్పులు కూడా తీసుకున్నారని తెలిపారు. తమ స్వేచ్ఛలను కొందరిని చంపడం, లేదా నిరాకరించడం (గోడలకు పంపడం కూడా అక్కడ ఈ రచయిత ఈ పోస్టర్లలో పేర్కొన్నారు. ఎన్నో సార్లు తాను దిగభ్రాంతులు పెట్టుకున్న కొందరు నాయకులు తన వైపే చూడలేదని పేర్కొన్నాడు. కొందరు మాత్రం అసూయం వచ్చినందుకు, మాక్కును సహించరుద్దరిస్తూ వుండడానికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు మెచ్చుకున్నాడు.





రాజకీయ న్యాయ సాధనకే రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి

మద్రాసు, జూన్ 23 : రాజకీయ న్యాయ సాధన కోసమే రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కావాలని తాము కోరుతున్నామని తమిళ నాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న సాయంకాలం ఇక్కడ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై గోష్ఠిని ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ కోర్కె అల్పసంతమైనదే, సరియైనదే అయినప్పటికీ, దీనిని డి. ఎం. కె. కోరుతున్నందున అనుమానాలు ఏర్పడ్డారున్నారు. ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో డి. ఎం. కె. కోరినందున స్వయం ప్రతిపత్తి వాదం కూడా చెడ్డపేరు వాటమే అంటున్నారని, కాని యిది చేరవలసిన కోరికేనని అన్నారు.

సాంఘిక, ఆర్థిక న్యాయాలను సమకూర్చడానికి రాష్ట్రం రాజకీయ పరికరమనీ, రాజ్యాంగంలోని లోపం ఏర్పడ్డ ఈ పరికరం పటిష్టంగా పనిచేయలేక పోతున్నదనీ, దీనిని నివారించడానికే స్వయం ప్రతిపత్తి కావాలంటున్నామని చెప్పారు.

అధికారాలు కేంద్రంలో కేంద్రీకృతమై ఉన్నందున తాము రాష్ట్ర పాలకులో పటిష్టంగా వ్యవహరించలేక పోతున్నామనీ, తమ విధానాల కార్యక్రమాలు దెబ్బతింటున్నాయనీ శ్రీ కరుణానిధి పేర్కొన్నారు.

భారత మాజీ ప్రధాని న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కోరడం నిజమైన ఫెడరల్ వ్యవస్థ స్థాపనను కోరడం తప్ప మరేమీకాదన్నారు. ఎన్నికల పద్ధతిలో మార్పులు చేయాలన్నారు. జనాభాసుబట్టి రాష్ట్రాలను రెండు తరగతులుగా విభజించాలనీ, దామాషాను బట్టి పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉండాలనీ సూచించారు.

గన్నవరంలో పాల కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ నెల 17 న ప్రారంభోత్సవం చేశారు.




రు. 110/- లకే
4 బ్యాండ్ ఆల్ వరల్డ్ తోషిబా (TOSHIBA) డీలక్స్ ట్రాన్సిస్టర్
ఈ ట్రాన్సిస్టర్ మీద మీరు ప్రపంచంలోని ఏ స్టేషనునైనా వివిధభారతి, సిలోన్, బి.బి.సి., లండన్, మాస్కో, పక్కింటి రాత్రయినా స్పష్టంగా వినవచ్చును. 2 యేండ్ల గ్యారంటీ. వెంటనే మీ ఆర్డరు పంపండి.
MADHU TRADERS (APM–11)
5A/19, Ansari Road, Delhi–6.

M.P. CO. PVT. LTD.
కంఖు
మార్కు
లుంగీలు
చేతి రుమాళ్లు

PALAYAKAT CO. PVT. LTD. MADRAS
REGD. TRADE MARK
నేటి కాలం డాలికలు & యువకులు మా లుంగీలనే ధరించుటకు యిష్టపడెదరు.
ఉత్పత్తిదారులు:
మద్రాస్ పళయకాట్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ వీధి, మద్రాస్-600001
57, రవీంద్ర సారణి, కలకత్తా-700001

పరువుకు నాలుగు ప్రాణాలు బలి

కొట్టాయం, జూన్ 23 : కుటుంబగౌరవ పరిరక్షణకు మీనాక్షమ్మగారి ఆత్మహత్య చేసుకోవటానికి ఒక కుటుంబంలోని సభ్యులపేరు విషయకరమైన ప్రయత్నం కారణంగా నలుగురు మరణించగా మరి నలుగురు హాస్పిటల్లో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

కొడుమూర్ గ్రామానికి చెందిన ఈ కుటుంబంలోని యువకుడైన పెళ్ళికాని అమ్మాయి గర్భవతి అయింది. లోకులు కాకుల్ని పొడిచి చంపుతారనే భయంతోనూ, కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే తాపత్రయంతోనూ, తమ [illegible] పిల్లలూ విషం యిచ్చి తాము [illegible] పుచ్చుకోవాలని తల్లిదండ్రులు నిశ్చయించు[illegible].

విషం తిని మరణించిన పదమూడు కుటుంబ సభ్యులను హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళుండగా దారిలో తల్లి, ఇద్దరు కొడుకులు మరణించారు. హాస్పిటల్లో కూతురు మరణించింది. తండ్రి జీవి, మరి ముగ్గురు పిల్లలూ చికిత్స జరుగుతున్నది.

బీహార్ అసెంబ్లీ రద్దు తర్వాత కర్తవ్యం: జయప్రకాశ్ ఉద్బోధ

అల్లాబాద్, జూన్ 23 : బీహార్ శాసన సభ రద్దుకాబోదని కాంగ్రెసు అధ్యక్షుడు దేవకాంత్ బరువా ఇప్పుడన్నప్పటికీ, దానిని రద్దు చేయవలసి వస్తుందని తాము విశ్వసిస్తున్నామని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ చెప్పారు.

అఖిలభారత తరుణ శాంతిసేన, అల్లాబాద్ యూనివర్శిటీ ఆధ్వర్యాన రెండురోజులపాటు ఇక్కడ జరుగుతున్న అఖిలభారత యువజన మహాసభను ప్రారంభిస్తూ ఆయన ఈ విధంగా చెప్పారు.

మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మందికిపైగా యువజనులు హాజరయ్యారు. విద్యావంతులలో నిరుద్యోగాన్ని పరిష్కరించేందుకు, ఎవిలీతని నిర్మూలించేందుకు మార్గాలు కనుగొనడం మహాసభ లక్ష్యం.

శ్రీ నారాయణ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, బీహార్ శాసనసభ రద్దు అయిన తరువాత భద్రత సంఘర్షణ సమితి ఎన్నికల ఉత్సవాలు జరుపుకోవడం ప్రారంభిస్తే ప్రజా ఉద్యమం దెబ్బతింటుందని, బీహార్ విద్యార్థులు ఒక సంప్రదాయం తరగతులను బహిష్కరించకపోతే, వారి ఉద్యమం లక్ష్యం నెరవేరదనీ అన్నారు.

బీహార్ నిర్మాణానికి పోరాటం కొనసాగించే నిమిత్తం బ్లాక్ స్థాయిలో సైతం చర్చ సంఘర్షణ సమితులను, ప్రజా సంఘాలను ఏర్పాటు చేయవలసిందని బీహార్ విద్యార్థులకు, ప్రజలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుత ఎన్నికల పద్ధతి లోపభూయిష్టంగా ఉన్నందున శాసనసభరద్దు అనంతరం ఎన్నికల పద్ధతిని సంస్కరించాలని శ్రీ నారాయణ్ సూచించారు. ఎన్నికల పద్ధతికి సంస్కరణలు సూచించడానికి ఐదుగురు సభ్యులతో తాము ఒక సంఘాన్ని నియమించామనీ, ఆగస్టు 10 వ తేదీలోగా నివేదిక సమర్పించవలసిందని ఆ సంఘాన్ని కోరామనీ తెల్పారు.

ఈ సంఘం నివేదికను పరిశీలించడానికి ఆగస్టు చివరివారంలో ఢిల్లీలో తాము అఖిలభారతపక్ష మహాసభను ఏర్పాటుచేయగలమని, ఆ మహాసభకు ప్రతినిధిని పంపవలసిందిగా కాంగ్రెసు పార్టీకి కూడా ఆహ్వానం పంపుతామనీ శ్రీ నారాయణ్ వివరించారు.

జగ్జీవన్‌రామ్ వైఖరి

న్యూఢిల్లీ, జూన్ 23 : ఒక శాసనసభ్యుడు నియోజకవర్గం విశ్వాసాన్ని కోల్పోయాడని చెప్పే హక్కు ఆయనను ఎన్నుకున్న వోటర్లకు తప్ప మరెవ్వరికీలేదని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు ఇక్కడ అన్నారు.

బీహార్ శాసన సభను రద్దుచేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేస్తున్న సూచనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

—:o:—

ఎర్రగొండపాలెం సమితిలో హరిజనులకు గృహవసతి

మార్కాపురం, జూన్ 23: ఎర్రగొండపాలెం సమితి ఆధ్వర్యంలో హరిజనుల గృహవసతికి స్థలాలు శాసన సభ్యులు శ్రీ పిడతల రంగారెడ్డి తిరువాంటకంలో నుంచి పెట్టారు. సమితి అధ్యక్షులు శ్రీ వేగినాటి కోటయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ పాలుట్ల వెంకట సుబ్బరాయుడు వినతి పత్రం సమర్పించారు. కోట్లాది రూపాయలు ప్రభుత్వం పేద ప్రజల కోసం వెచ్చిస్తున్నదని అయితే ప్రయోజనం సంపన్నులకు సమకూరుతున్నదని దాని అరికట్టడానికి శాసనం గాని మరే విధ్య గాని తీసుకోవాలని శ్రీ రంగారెడ్డి అన్నారు. కార్యసాధనకు పట్టుదల ప్రధానమన్నారు. ప్రాంతం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

శ్రీయుతులు బి. రామిరెడ్డి, ఎ. సోమశేఖరశర్మ, టి. యోగయ్య, పి. సుబ్బారావు, ఒ. వి. రమణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ఇ. వి. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

విజయనగరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు

విజయనగరం, జూన్ 23 : ఇక్కడి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు జరుగనున్న ఎన్నికలలో 12 స్థానాలకు 47 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 51 మంది నామినేషనులు దాఖలు చేశారు. పరిశీలనలో ఒకటి తిరస్కరించారు. నలుగురు ఉపసంహరించుకున్నారు. 12 మంది డైరెక్టర్లకు 8600 మంది సభ్యులు ఓటు చేయనున్నారు. జూన్ 29 న ఎన్నికలు జరుగుతాయి. (స్వ.వి)

—:o:—

అవనిగడ్డ సమితిలో చౌకడిపోలు

అవనిగడ్డ, జూన్ 23: కృష్ణాజిల్లా అవనిగడ్డ సంచాయితీ సర్వసభ్య సమావేశం ఆదివారం అధ్యక్షులు శ్రీ పిండిరి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది.

ప్రతి సంచాయితీకి ఒక చౌక డిపో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాలువ పనులు గల రైతులకు నాలుగు నెలలకొకటి అనాకాలు కల్పించవలసిందిగా కోరుతూ తీర్మానించారు. పనులు సంతృప్తికరమైనవి పనులకు ఏ అడ్డంకి కల్గకుండా చేయవలసిందని సూచించారు.

ఎకరాకు 50 పైసలు మూడు ఫసల్‌కు 20 పైసలు పన్నుగా వసూలు చేయవలసిందని తీర్మానించారు.

న్యూస్‌ప్రింట్ దుర్వినియోగం: యునెస్కో ఉద్యోగుల ప్రదర్శన

పారిస్, జూన్ 23: ప్రస్తుతం ఏర్పడివున్న కాగితం కొరత పరిస్థితిలో బడా సంస్థలు అధికంగా కాగితాన్ని ఖర్చు చేయడం పట్ల నిరసన సూచకంగా, నేడిక్కడ ఐక్యరాజ్యసమితి విద్యాసైజ్ఞానిక సంస్థ— యునెస్కో— ఉద్యోగులు తమ కార్యాలయం ద్వారం వద్ద ఒక అర టన్ను కాగితాన్ని పేర్చి పెట్టారు.

యునెస్కో జరిపే 6 వారాల సాధారణ సమావేశం సందర్భంలో ఏటా 60 టన్నుల కాగితాన్ని రిపోర్టులకు (నివేదికలు) ప్రసంగాలకు వినియోగిస్తుందని, యునెస్కో కార్యాలయం ముందు హాలులోని అనేక చోట్ల వ్రాయబడిన వ్రాతలలో తెలియజేయబడింది.

కాగితం కొరత వలన భారత్, స్వీడన్, ఫిన్‌లాండ్, తదితర దేశాలలో వార్తాపత్రికలు ఎడిషన్‌లను తగ్గించవలసి వచ్చినది. న్యూస్ ప్రింట్ కొరత మరో మూడు సంవత్సరాలపాటు వుండవచ్చునని యునెస్కో ఆధ్వర్యాన టోక్యోలో ఈ నెల జరిగిన సమావేశంలో ఆసియా ప్రచురణ కర్తలు పేర్కొన్నారు.

యునెస్కో హాలులో వ్రాయబడిన యితర వ్రాతలలో, "ఒక చెట్టును రక్షించి ఒక పుస్తకం ప్రచురణకు అవకాశం ఇవ్వండి" అనీ, "ఒక కాగితం టాప్రకు రెండు రక్కలు వున్నట్లు గుర్తించండి" అనీ, "ఒక వెనో వ్రాసే ముందు నిదానించి ఆలోచించండి." అనీ మొదలైన నినాదాలు వున్నవి.

ఒక్క న్యూయార్క్ పెన్నును ప్రతికటే ఆదివారం సంచికకు 190 ఎకరాల మేర అడవి కావలసి వస్తుంది. అని సంరక్షకుడు పోస్టర్‌లో పేర్కొన్నారు. "ఈ ప్రదర్శన మిమ్మల్ని అనుకోకుండా ఉద్యోగులలో సమాజంగా ప్రేరణ కలిగి జరుపబడింది" అని యునెస్కో ప్రతినిధి ఒకరు చెప్పారు. కాగితం దుర్వినియోగం వలన, అడవులను వ్యర్థం చేస్తూ వుండటంవలన యునెస్కో ఉద్యోగులకు చికాకు కలిగి ఈ ప్రదర్శనవారు అనుకోకుండా జరిపారు. ఇతర పెద్ద సంస్థలవారుకూడా యీ విధమైన ప్రకటనలు కలిసికట్టుగలవని వారు అనిస్తున్నారు.

—:o:—

ఎరువుల వర్తకులకు ఆదేశాలు

బందరు, జూన్ 23 : నేటి నుండి తిరిగి చిల్లరమ్మలు యిచ్చేవరకు ఏ రకపు ఎరువులు అమ్మకం చేయరాదని జిల్లా వ్యవసాయ కాబాదిరి టి. రామ్మా కృష్ణా ఎరువుల వర్తకులకు ఉత్తర్వులు పంపారు. ఏ రైతుకు ఎంతెంత ఇవ్వాలనేది నిర్ణయించి పర్మిట్లు జారీ చేస్తానని, ఆ పర్మిట్లకుకూడా తమ ఆదేశాలు యిచ్చిన పిమ్మటనే అమ్మాలని ఉత్తర్వులు యిచ్చారు.

* * *

బందరు సంచాయితీ సమితి ఏరియాలోని 50 గ్రామాలకు చెందిన 40,442 ఎకరాలకు 286 టన్నుల ఎరువులు, అమోనియా ఫాస్ఫేటు యూరియా, ఇతర మిక్చర్ రకాలు ఎకరాకు 7 కిలోం అమోనియా ఫాస్ఫేట్ కాని 4 కిలోం యూరియాకాని లేక ఇందుకు సమానంగా మిక్చర్ ఎరువులుగాని యివ్వాలని బందరు సమితికి చెందిన ఎరువుల సంఘం శ్రీ జి.వి. సందరరావు అధ్యక్షతన సమావేశమై నేడు తీర్మానించారు. తహసిల్దార్ శ్రీ ఎస్. నాగభూషణం కూడా పాల్గొన్నారు. (స్వ.వి.)

—:o:—

అగ్నిమాపక పరికరాల స్వాధీనం : ఇద్దరి అరెస్టు

రాజమండ్రి, జూన్ 23 : నిషేధించబడిన రూపాయలు నిలువగల అగ్నిమాపక పరికరాలను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఇటీవలనూ పరికరాలను లంగ్రిప్రదేశ్ కాగితం మిల్లుకుండి దొంగిలించారు. ఇద్దరినిఅరెస్టు చేశారు. సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ టి. ఎస్.రాజేంద్ర ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

—:o:—

మోపర్రు విద్యార్థుల పతిభ

తెనాలి, జూన్ 23: తెనాలి తాలూకా మోపర్రు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలు 25 మంది విద్యార్థులు వ్రాయగా అందరూ ఉత్తీర్ణులయినారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియచేస్తున్నారు.

—:o:—

ఫిష్పుదాబాద్, జూన్ 23 : పాకిస్థాన్‌లో లయబోయిన్ కెనుమే కాని పన్నులను విధించాయని అందా పాలనాధికారులు అల్జీరియా మంత్రి డాక్టర్ మాజిద్ మాలిక్ చెప్పారు.

వైద్య నిపుణుల ధాన!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

[illegible] డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఎల్. ఎం. పి) (బొంబే) (ఎల్. ఎం. పి) [illegible] వస్తున్నారు. తామర, గజ్జి, తెల్లమచ్చలు, రేగుమచ్చలు, [illegible], చర్మ, చర్మ, లావుగుడిశం, [illegible], [illegible], [illegible], [illegible] వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి 12 వ. వ. మ. 4 నుండి 4 వరకు
సంప్రదించుము ఫీజు రు. 5-00.

తేదీ		ఆ రోజు వేళ
24	సోమవారం	— పిడిపి బ్రిజ్వర్మలాడ్జ్, స్టేషన్‌రోడ్.
25	మంగళ	— హోటల్ రాధాధిపతి, సెంట్రల్‌రోడ్.
26	బుధవారం	— శ్రీ కేసరి వర్మ, బి. ఎ. స్ట్రీట్.
27	తరువాత	— హోటల్ ఫిషాన్, రైల్వేస్టేషన్‌సమీపం.

KARTHIKEYA VAIDYASALAI.
PALANI 624601. (Tamil Nadu)

అన్నిముఖ్యకేంద్రములలో
జూన్ 29
మ్యాట్నీతో ప్రారంభం!
ఆంధ్రప్రేక్షకుల అభినందనలు అందుకున్న అత్యుత్తమ చిత్రం!
అనూరాధ ఆర్ట్స్ పొడక్షన్స్
అనూరాధ
నిర్మాత: S.V. ప్రభాకరరెడ్డి.
దర్శకత్వం: P. చంద్రశేఖరరెడ్డి B.A.
సంగీతం: కె. వి. మహదేవన్

లక్ష్మి పిలింస్
LAKSHMI

60 వ రోజు
నవభారత ఆర్ట్ ఫిలింస్
ముగురు అమ్మాయిలు
లక్ష్మి పిలింస్

ప్రజానాయకులు ఏమంటున్నారో తెలుసా?

పదవిలోవున్న పది మంది నేరాలు చేస్తే పదకొండో వ్యక్తి పారిపోయినా ఆనేడు అతని మీద పడుతుంది!
–చైర్మన్ ధర్మారావు

మడిసన్నాక వేనకైనా ఓ రూలుండాలంతేను కానైతే ఆ రూలు నాలాంటోళ్లు పెట్టేదికాదు పెజలే నిర్ణయిస్తారని నువలికి తెలుసు కునాను!
కెన్నిలర్ వెల్లోరీ సుబ్బారావు
LAKSHMI FILMS

ఉతికిన ప్రతిసారి...
ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా వుండేవి

బూన్ తో ఉతికినవి మాత్రమే

యూనియన్ హోమ్ ప్రొడక్ట్స్ మెంగళూరు-3
వ్యాపార వివరములకు వ్రాయగోరడమైనది

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.